


# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY
RNI APTEL : 2023/88704
తెలుగు దిన పత్రిక




కర్నూలు సంపుటి : 03, సంచిక : 298 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ గురువారం - 02 - జులై - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,

## మూడెకరాల రైతులకు శుభవార్త.. రైతు భరోసా నిధులు జమ

- 10.68 లక్షల మందికి లబ్ధి.. ●రూ.1,590.02 కోట్లు జమ



- డీబీటీ ద్వారా ఖాతాల్లోకి నిధులు
- ఇప్పటివరకు రూ.4,072.04 కోట్లు విడుదల

2లో

## శెహభాష్.. లోకేశ్: విద్యా శాఖ మంత్రిగా లోకేశ్ పనితీరుకు రాష్ట్రపతి ప్రశంసలు



- ఏపీ విద్యాశాఖ మంత్రి లోకేశ్‌పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు
- రాష్ట్రంలో విద్యా సంస్కరణలు కొనసాగించాలని సూచన

2లో

## బీచ్‌లను కూడా మద్యం కేంద్రాలుగా మారుస్తారా?

### బీచ్ షాక్స్ పేరుతో కొత్త మద్యం సంస్కృతికి తెరలేపుతున్నారన్న జగన్

- సామాన్య కుటుంబాలు బీచ్‌లకు ఎలా వెళ్తాయని ఆవేదన
- రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకురావడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శ



అమరావతి: "కుటుంబాలు, చిన్నారులతో కలిసి ప్రశాంతంగా గడిపే బీచ్‌లను కూడా చంద్రబాబు ప్రభుత్వం మిగతా 2 లో



2లో

### ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' స్ఫూర్తితో

## 'స్వర్ణాంధ్ర-2047' నిర్మాణం

- ★ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం యువతకు గొప్ప ఆదర్శమని వెల్లడి
- ★ ఏపీని ఇన్నోవేషన్, టెక్నాలజీ, మ్యానుఫ్యాక్చరింగ్ గమ్యస్థానంగా మార్చుతామని స్పష్టీకరణ

అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవంలో పాల్గొన్న మంత్రి లోకేశ్

అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో చేపట్టిన 'వికసిత్ భారత్ 2047' స్ఫూర్తితో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'స్వర్ణాంధ్ర-2047' లక్ష్యం దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## ఆదాయ సమీకరణపై అధికారులు సీరియస్‌గా దృష్టిసారించాలి



హైదరాబాద్: రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా లక్ష్యాలు సాధించాలంటే ఆదాయ సమీకరణపై అధికారులు సీరియస్‌గా దృష్టి సారించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ శాఖలు సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఆదాయ సమీకరణపై అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. "హెచ్ఎండీఏ, టీజీఐఐసీ ఆదాయ సమీకరణపై దృష్టిసారించాలి. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్, ఇతర శాఖలకు సంబంధించి లీకేజీలు లేకుండా జాగ్రత వహించాలి. ఆదాయ సమీకరణ కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసుకుని నిరంతరం ఫాలో అప్ చేయాలి. ఏఐ టెక్నాలజీని ఉపయోగించి లబ్ధిదారుల జాబితాను డీబీటీకి అను సంధానం చేసుకోవాలి. పెండింగ్ ప్రాజెక్టులు, ఇతర పనులను పూర్తి చేసేందుకు అనుగుణంగా బడ్జెట్‌ను తయారు చేసుకోవాలి. భూసేకరణను మొదటి ప్రాధా న్యతగా తీసుకోవాలి. ఊహాజనిత బడ్జెట్ కాకుండా వాస్తవికత ఆధారంగానే బడ్జెట్‌ను రూపొందించుకోవాలి. వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాలి" అని సీఎం దిశానిర్దేశం చేశారు.

## పాలనపై చర్చకు సిద్ధం.. తేదీ చెప్పండి...

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించిన కేటీఆర్



2లో

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటన
- తేదీ, సమయం ఖరారు చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేసిన కేటీఆర్
- ప్రభుత్వ వైఫల్యాలను నిరూపించలేకపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని వెల్లడి

# జగన్‌ను జైలులో పెట్టాలనుకుంటే నిమిషం చాలు...

### "వైఎస్ జగన్ అన్యాయంగా నన్ను జైలులో పెట్టాడు...

- ★ నాకు చేతకాదా?, అనుభవం లేదా?... నా ఉద్దేశం అది కాదు... రాష్ట్రం ఇప్పటికే నష్టపోయింది
- ★ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనేదే నా లక్ష్యం
- ★ దేశంలో నంబర్ 1 రాష్ట్రంగా ఏపీ ఉండాలి
- ★ ప్రపంచంలోనే నంబర్ 1 జాతిగా తెలుగు జాతి ఉండాలనేదే నా ధ్యేయం"
- ★ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా 62.20 లక్షల మంది లబ్ధిదారులకు రూ.2,712 కోట్ల మేర భరోసా పెన్షన్లను చెల్లిస్తుంది



అమరావతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంచలన కామెంట్స్ చేశారు. వైఎస్ జగన్‌ను జైలులో పెట్టాలని అనుకుంటే, మిగతా 2 లో



2లో

## గూడూరులో దేశంలోనే అతిపెద్ద ఫర్నిచర్ పార్క్ రాబోతోంది: చంద్రబాబు

- 'పీ4' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్రబాబు పిలుపు
- ఇంటికో పారిశ్రామికవేత్త తయారు కావాలన్నదే తమ సంకల్పమని వెల్లడి

## తమిళ రాజకీయాల్లో కీలక మలుపు.. డీఎంకే మాజీ మిత్రులతో సీఎం విజయ్ భేటీ

- తమిళనాడులో ప్రభుత్వాన్ని పటిష్టం చేసుకుంటున్న విజయ్
- డీఎంకే మాజీ మిత్రపక్షాలతో టీవీకే కీలక సమావేశం
- కొత్త లౌకిక కూటమి ఏర్పాటు, ఉపఎన్నికలే లక్ష్యంగా భేటీ
- ఏఐఏడీఎంకే నుంచి కొనసాగుతున్న ఎమ్మెల్యేల వలసలు



తమిళనాడు: తమిళనాడు రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ తన ప్రభుత్వాన్ని పటిష్టం చేసుకునే దిశగా వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా, గతంలో డీఎంకే కూటమిలో కొనసాగిన భాగస్వామ్య పక్షాలను తనవైపు తిప్పుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. కాంగ్రెస్, వీసీకే, ఎండీఎంకే, ఇండియన్ మిగతా 2 లో

# యాదగిరిగుట్టలో భూముల కేటాయింపు, తిరుమల విధానం స్టడీ చేయండి...

### హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి...

- సీఎం రేవంత్ కీలక ఆదేశాలు
- భూ యాజమాన్యపు హక్కులు యాదగిరిగుట్ట దేవస్థానంకే ఉండాలి
- ఆలయ పరిధిలోవివిధ అభివృద్ధి పనుల కోసం భూ సేకరణ కోసం తక్షణమే నిధులు మంజూరు చేయాలి



హైదరాబాద్: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పరిధిలో వివిధ మఠాలకు భూముల కేటాయింపునకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో మిగతా 2 లో




2లో

- కవిత పార్టీ పేరుపై అభ్యంతరాల వెల్లువ.. ఈసీకి 700 ఫిర్యాదులు
- కవిత కొత్త పార్టీ 'తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)' పేరుపై అభ్యంతరం
- కేంద్ర ఎన్నికల సంఘానికి దాదాపు 700 అభ్యంతరాలు
- ఫిర్యాదు చేసిన వారిలో అత్యధికం బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలే



2లో

## రేవంత్, భట్టి విక్రమార్క ఒకే వేదికపై వేర్వేరు లెక్కలు చెప్పారు.. ఎవరి లెక్కలు నిజం?

- శిల్పకళావేదిక సాక్షిగా రేవంత్, భట్టి విక్రమార్క అబద్ధాలు చెప్పారన్న హరీశ్
- రైతుల కోసం రూ.1.56 లక్షలు ఖర్చు చేశామని భట్టి చెప్పారని వెల్లడి

# పాకిస్థాన్‌కు సింధు నది జీవనాధారం అన్న బిలావల్ భుట్టో

ఢిల్లీ: సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని పాకిస్థాన్ భారత్‌ను హెచ్చరించింది. ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి ఈ ఒప్పందం అత్యంత కీలకమని, దీనిని ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఇస్లామాబాద్‌లో నిర్వహించిన ఒక సదస్సులో పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) అధ్యక్షుడు బిలావల్ భుట్టో జర్దారీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. సింధు జలాల ఒప్పందం సక్రమంగా అమలు కాకపోతే, అంతర్జాతీయ వ్యవస్థల మనుగడే ప్రశ్నార్థకమవుతుందని వారు అభిప్రాయపడ్డారు. “సింధు జలాల ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం సాధ్యం కాదు. నీటిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాదు” అని ఇషాక్ దార్ పేర్కొన్నారు. సింధు నది పాకిస్థాన్‌కు జీవనాధారమని అభివర్ణించిన బిలావల్ భుట్టో, తమ నీటి హక్కులకు భంగం కలిగిస్తే జాతీయ స్థాయిలో తీవ్ర నిరసనలు ఎదురవుతాయని హెచ్చరించారు. నదీ జలాలను ఆయుధాలుగా మలచుకోకుండా కట్టడి చేసేందుకు సరికొత్త అంతర్జాతీయ ఒప్పందం అవసరమని ఆయన ప్రతిపాదించారు. 2025 ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ఈ ఒప్పందాన్ని నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ దాడి వెనుక పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల హస్తం ఉందని భారత్ ఆరోపించగా, పాక్ ఆ వ్యాఖ్యలను ఖండించింది. అయితే, సీమాంతర ఉగ్రవాదాన్ని పూర్తిగా అరికట్టే వరకు ఈ ఒప్పందం పునరుద్ధరణ సాధ్యం కాదని భారత్ తన పట్టును స్పష్టం చేస్తోంది. 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం, ఇరు దేశాల మధ్య పలు యుద్ధాలు సంభవించినప్పటికీ నిరంతరాయంగా కొనసాగుతోంది. ఈ ఒప్పందం నిబంధనల ప్రకారం రావి, సట్లెజ్, బియాస్ నదులపై భారత్‌కు.. సింధు, జీలం, చీనాబ్ నదులపై పాకిస్థాన్‌కు సర్వ హక్కులు కల్పించారు.

### శెహభాష్.. లోకేశ్:విద్యా శాఖ మంత్రిగా

# లోకేశ్ పనితీరుకు రాష్ట్రపతి ప్రశంసలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు కురిపించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న విద్యా సంస్కరణలు అద్భుతంగా ఉన్నాయని, వాటిని భవిష్యత్తులోనూ కొనసాగించాలని సూచించారు. అనంతపురంలోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవంలో పాల్గొన్న అనంతరం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. కార్యక్రమం ముగిశాక, రాష్ట్రపతికి వీడ్కోలు పలికేందుకు మంత్రి లోకేశ్ హెలికాప్టర్ వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా లోకేశ్‌ను తన వద్దకు పిలిచిన రాష్ట్రపతి, విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి కేంద్రంగా సాగుతున్న ఈ సంస్కరణలు వారికి బంగారు భవిష్యత్తును అందిస్తాయని అన్నారు. అంతకుముందు స్నాతకోత్సవంలో మంత్రి లోకేశ్ చేసిన ప్రసంగం యువతలో స్ఫూర్తి నింపేలా సాగిందని రాష్ట్రపతి కొనియాడారు. పట్టభద్రులకు మంచి సందేశం ఇచ్చారని అభినందించారు. ఏపీ విద్యా విధానాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు లోకేశ్ కృషి చేస్తున్న విషయం తెలిసిందే.

### గూడూరులో దేశంలోనే అతిపెద్ద

# ఫర్నిచర్ పార్క్ రాబోతోంది: చంద్రబాబు

అమరావతి: “ఒకప్పుడు పెట్టుబడిదారులు రాష్ట్రం వదిలి పారిపోయారు. కానీ ఇప్పుడు మనపై ఉన్న నమ్మకంతో ఏపీని వెతుక్కుంటూ వస్తున్నారు” అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నెల్లూరు జిల్లా పున్నపువారిపాలెంలో జరిగిన ప్రజావేదిక సభలో పాల్గొన్న ఆయన, కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి రోడ్‌మ్యాప్‌ను ప్రజల ముందుంచారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సాగుతున్న ‘పీ4’ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... దేశానికే ఆదర్శంగా నిలిచిన డ్వాక్రా సంఘాల తరహాలోనే, రాష్ట్రంలో ఇంటికో పారిశ్రామికవేత్త తయారు కావాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. దేశానికి వచ్చే మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, పారిశ్రామిక అభివృద్ధిలో రాష్ట్రం టాప్‌లో దూసుకుపోతోందని చెప్పారు. ఇందులో భాగంగానే గూడూరులో దేశంలోనే అతిపెద్ద ‘మెగా ఫర్నిచర్ పార్క్’ రాబోతోందని, దీని ద్వారా దాదాపు 10 వేల మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చంద్రబాబు ప్రకటించారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధితో పాటు పేదలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించి, సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ అందిస్తామని హామీ ఇచ్చారు.

# శాంతి స్థాపనలో మోదీ పాత్ర అభినందనీయం

### ఇరాన్ అధ్యక్షుడి ప్రశంస

ఢిల్లీ: ప్రాంతీయ శాంతి, స్థిరత్వం, సహకారాన్ని పెంపొందించడంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న విశేష కృషిని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ ప్రశంసించారు. మంగళవారం ప్రధాని మోదీతో జరిపిన టెలిఫోన్ సంభాషణలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం ఈ చర్చల వివరాలను వెల్లడించింది. ఇటీవల భారత్ విజయవంతంగా నిర్వహించిన బ్రిక్స్ ఇంధన మంత్రుల సమావేశం పట్ల పెజెష్కియన్ సంతృప్తి వ్యక్తం చేశారు. బ్రిక్స్ వంటి బహుళపక్ష వేదికల ద్వారా ఇరు దేశాల మధ్య సహకారం మరింత విస్తరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక సంబంధాలను గుర్తుచేస్తూ.. రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, రవాణా, అంతర్జాతీయ వ్యవహారాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత మెరుగుపరుచుకోవడానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రాంతీయంగా చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. ఉద్రిక్తతలను తగ్గించేందుకు కుదిరిన ఒప్పందాలకు ఇరాన్ కట్టుబడి ఉందని పెజెష్కియన్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. శాశ్వత శాంతి, భద్రతల స్థాపన కోసం ఇతర పక్షాలు కూడా బాధ్యతాయుతంగా నిబంధనలను అమలు చేయాలని ఆయన కోరారు. దురాక్రమణలను నిరోధించడంలో అంతర్జాతీయ సమాజం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ వేదికలపై అనేక అంశాల్లో ఇరు దేశాల అభిప్రాయాలు ఏకీభవించడం వ్యూహాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. పశ్చిమాసియాలో శాంతి పునరుద్ధరణకు, స్వేచ్ఛా నౌకాయాన పరిరక్షణకు దోహదపడే ఒప్పందాలను ప్రధాని మోదీ గతంలోనూ స్వాగతించిన విషయం తెలిసిందే. ఈ ప్రాంతంలో మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో భారత్, ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉన్నత స్థాయి చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### 40 ఏళ్ల నిరీక్షణకు తెర..

# 1986 తర్వాత నాకౌట్‌లో మెక్సికో తొలి గెలుపు

ఢిల్లీ: నాలుగు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ, ఫిఫా ప్రపంచకప్ నాకౌట్ దశలో మెక్సికో చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ఈక్వెడార్‌ను 2-0 తేడాతో ఓడించి రౌండ్ ఆఫ్ 16లో అడుగుపెట్టింది. మెక్సికో సిటీలోని ప్రఖ్యాత అజ్టెకా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు అద్భుతమైన ప్రదర్శనతో అభిమానులను ఉర్రూతలూగించింది. 1986 తర్వాత ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌లో మెక్సికోకు ఇదే తొలి విజయం కావడం విశేషం. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఉరుములతో కూడిన వర్షం కారణంగా గంట ఆలస్యమైనప్పటికీ, స్టేడియంలోని 80,000 మందికి పైగా అభిమానుల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. ఆరంభం నుంచే మెక్సికో దూకుడుగా ఆడింది. ఆట 22వ నిమిషంలో రాబర్టో అల్వరాడో అందించిన పాస్‌ను సద్వినియోగం చేసుకున్న జూలియన్ క్విన్యోన్స్, అద్భుతమైన గోల్‌తో మెక్సికోకు ఆధిక్యాన్ని అందించాడు. ఈ టోర్నమెంట్‌లో అతనికి ఇది మూడో గోల్. మరో 9 నిమిషాల తర్వాత, 31వ నిమిషంలో స్టార్ ప్లేయర్ రౌల్ జిమెనెజ్ మరో గోల్ చేసి మెక్సికో ఆధిక్యాన్ని 2-0కు పెంచాడు. అంతర్జాతీయ కెరీర్‌లో ఇది అతనికి 47వ గోల్. తొలి అర్ధభాగంలోనే రెండు గోల్స్‌తో పటిష్ట స్థితిలో నిలిచిన మెక్సికో, రెండో అర్ధభాగంలో డిఫెన్స్‌పై దృష్టి సారించింది. ఈక్వెడార్ ఆటగాళ్లు గోల్ చేయడానికి చేసిన ప్రయత్నాలను సమర్థంగా అడ్డుకుంది. మరోవైపు మెక్సికో కెప్టెన్ సీజర్ మోంటెస్ కూడా గోల్ చేసే అవకాశాలను తృటిలో చేజార్చుకున్నాడు. ఆట చివరిలో అదనపు సమయంలో రిఫరీతో వాగ్వాదానికి దిగిన ఈక్వెడార్ డిఫెండర్ పియరో హిన్‌కాపీకి రెడ్ కార్డ్ చూపడంతో ఆ జట్టు 10 మంది ఆటగాళ్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ విజయంతో 1994 నుంచి వరుసగా ఏడు నాకౌట్ మ్యాచ్‌లలో ఓడిపోయిన పరంపరకు మెక్సికో ముగింపు పలికింది. 1986లో బల్గేరియాపై ఇదే అజ్టెకా స్టేడియంలో నాకౌట్ విజయం సాధించిన తర్వాత, మళ్లీ ఇన్నాళ్లకు మెక్సికో అదే ఘనతను పునరావృతం చేసింది. ఈ టోర్నీలో ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్‌లలో ఒక్క గోల్ కూడా ఇవ్వకుండా రికార్డు సృష్టించింది. 1990లో ఇటలీ తర్వాత ఈ ఘనత సాధించిన ఆతిథ్య జట్టుగా నిలిచింది. ఆదివారం అజ్టెకా స్టేడియంలో జరిగే రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో ఇంగ్లాండ్ లేదా డీఆర్ కాంగోతో మెక్సికో తలపడనుంది. ఈ చారిత్రక విజయంతో జట్టులో, అభిమానుల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపు అయింది.

### రేవంత్, భట్టి విక్రమార్క ఒకే వేదికపై

# వేర్వేరు లెక్కలు చెప్పారు.. ఎవరి లెక్కలు నిజం?

హైదరాబాద్: శిల్పకళావేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పచ్చి అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. రైతు భరోసా పేరుతో కేవలం పబ్లిసిటీ స్టంట్లు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో అన్నదాతల అసలు సమస్యలను ఈ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. ఒకే సభలో పక్కపక్కనే కూర్చున్న రేవంత్, భట్టి విక్రమార్క వేర్వేరు లెక్కలు చెప్పారని హరీశ్ ఎద్దేవా చేశారు. రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని భట్టి విక్రమార్క చెబితే... రేవంత్ రెడ్డి ఏకంగా రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పారని... అసలు వీరిద్దరిలో ఎవరి లెక్కలు నిజమో చెప్పాలని నిలదీశారు. 2027 మార్చి వరకు వ్యవసాయ రంగానికి చేసిన మొత్తం బడ్జెట్ కేటాయింపులే సుమారు రూ.82 వేల కోట్లు అయితే, 2026 జూన్ నాటికే లక్షన్నర కోట్లకు పైగా ఎలా ఖర్చు చేశారో సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో షరతులు లేని రూ.2 లక్షల రుణమాఫీ అని ఓట్లు దండుకుని, తీరా అధికారంలోకి వచ్చాక కేవలం స్వల్పకాలిక రుణాలకే అది వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రైతులను నిలువునా ముంచడమేనన్నారు. ఇకనైనా ఫేక్ ప్రచారాలు ఆపి, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో అన్నదాతలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి చేసిన రైతు మోసాలపై అసెంబ్లీతో పాటు ఏ వేదికపైనైనా చర్చకు తాము సిద్ధమంటూ సవాల్ విసిరారు.

# ప్రధాని మోదీ ‘వికసిత్ భారత్’ స్ఫూర్తితో ‘స్వర్ణాంధ్ర-2047’ నిర్మాణం

విద్య, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలను సృష్టించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్తుకు సంసిద్ధమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన స్పష్టం చేశారు. అనంతపురంలోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

రాష్ట్రపతి ముర్ము జీవితమే ఒక పాఠం

ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో వేదిక పంచుకోవడం గొప్ప భాగ్యమని లోకేశ్ అన్నారు. ఆమె జీవితం తరగతి గదుల్లో నేర్చుకోలేని ఒక గొప్ప పాఠమని అభివర్ణించారు. “ఒక చిన్న గిరిజన గ్రామంలో పుట్టి, ఎన్నో వ్యక్తిగత విషాదాలను ఎదుర్కొని, విశ్వాసం కోల్పోకుండా ముందుకు సాగారు. ఉపాధ్యాయురాలిగా, శాసనసభ్యురాలిగా, గవర్నర్‌గా పనిచేసి, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాష్ట్రపతిగా మన ముందున్నారు. ఆమె ప్రయాణం ప్రతి ఒక్కరికీ ఒక సత్యాన్ని బోధిస్తుంది. మన నేపథ్యం మన గమ్యాన్ని నిర్ధారించదు, మన ధైర్యమే మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ఆమె జీవితం లక్షలాది మంది భారతీయ యువతకు నిరంతరం స్ఫూర్తినిస్తుంది” అని లోకేశ్ వివరించారు.

చారిత్రాత్మకం.. తొలి బ్యాచ్

ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవంలో పాల్గొనడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని మంత్రి తెలిపారు. “ప్రతి స్నాతకోత్సవం ప్రత్యేకమైనదే అయినా, మొదటిది ఎప్పటికీ చారిత్రాత్మకం. చరిత్ర ఒక్కసారే లిఖించబడుతుంది. రాబోయే ఏళ్లలో వేలమంది ఇక్కడి నుంచి పట్టాలు అందుకుంటారు. కానీ, మొదటి బ్యాచ్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఆ వారసత్వం మీకే చెందుతుంది” అంటూ పట్టభద్రులకు, స్వర్ణ పతక విజేతలకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగండి

మారుతున్న ప్రపంచంలో యువత ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా, అవకాశాలను సృష్టించే వారిగా మారాలని లోకేశ్ పిలుపునిచ్చారు. “కేవలం ఉద్యోగార్థులుగా ఉండకండి, ఉద్యోగ సృష్టికర్తలుగా మారండి. సంస్థలను, ఆవిష్కరణలను, పరిష్కారాలను నిర్మించండి. ఎప్పుడూ సౌకర్యవంతమైన మార్గాన్ని ఎంచుకునే వారికి విజయం దక్కదు. కఠినమైన, తక్కువ మంది ప్రయాణించే మార్గాన్నే ఎంచుకోండి. అవే అద్భుతమైన విజయాలకు దారితీస్తాయి. వైఫల్యాలను తట్టుకుని నిలబడే ధైర్యం, మళ్లీ పుంజుకునే సంకల్పం కలిగి ఉండాలి” అని ఆయన సూచించారు. స్నాతకోత్సవంతో విద్య ముగిసిపోదని, ఇది జీవితకాల అభ్యసనకు నాంది మాత్రమేనని గుర్తుచేశారు.

టెక్నాలజీ హబ్‌గా ఏపీ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్, మ్యానుఫ్యాక్చరింగ్, టెక్నాలజీ రంగాలకు గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని లోకేశ్ తెలిపారు. సాంకేతికత, తయారీ, పరిశోధన, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో యువతకు అపారమైన అవకాశాలు రానున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. “ఈ ప్రాంగణం నుంచి వెళ్తున్న మీరు మీ విజ్ఞానాన్ని ఆత్మవిశ్వాసంతో, విలువలను వినయంతో, కలలను ధైర్యంతో ముందుకు తీసుకువెళ్లండి. మీ కుటుంబం, మీ విశ్వవిద్యాలయం, ఈ దేశం గర్వపడేలా గొప్ప వారసత్వాన్ని సృష్టించండి” అని లోకేశ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ శంకర్ ఆచార్య, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్ఏ కోరి తదితరులు పాల్గొన్నారు.

# మూడెకరాల రైతులకు శుభవార్త.. రైతు భరోసా నిధులు జమ

హైదరాబాద్: తెలంగాణలో వానాకాలం సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా పెట్టుబడి సాయం పంపిణీ రెండో రోజూ కొనసాగింది. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మూడెకరాల వరకు భూమి ఉన్న రైతులందరి బ్యాంకు ఖాతాల్లోకి బుధవారం నిధులను డీబీటీ విధానంలో నేరుగా జమ చేసింది. ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా 10.68 లక్షల మంది రైతులకు రూ.1,590.02 కోట్ల పెట్టుబడి సాయం అందనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటి వరకు రైతు భరోసా కింద 54.96 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి మొత్తం రూ.4,072.04 కోట్ల నిధులను విజయవంతంగా బదిలీ చేసినట్లు తెలిపింది. వానాకాలం సాగు ప్రారంభమైన వేళ ఎరువులు, విత్తనాల కొనుగోలుకు ఈ సాయం ఉపయోగపడుతుండటంతో రైతులు సాగు పనులను వేగవంతం చేస్తున్నారు.

# బీచ్‌లను కూడా మద్యం కేంద్రాలుగా మారుస్తారా?: జగన్

అమరావతి: “కుటుంబాలు, చిన్నారులతో కలిసి ప్రశాంతంగా గడిపే బీచ్‌లను కూడా చంద్రబాబు ప్రభుత్వం వదలడం లేదు. బీచ్ షాక్స్ పేరుతో కొత్త మద్యం సంస్కృతికి తెరలేపుతోంది” అంటూ వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాడేపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, కూటమి ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్ర సామాజిక వాతావరణాన్ని పూర్తిగా చెడగొట్టేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం విక్రయాలను ప్రోత్సహిస్తే, రేపు సామాన్య కుటుంబాలు బీచ్‌లకు ఎలా వెళ్తాయని కూటమి సర్కార్‌ను నిలదీశారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలను ఎవరైనా ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం, వేధింపులకు గురిచేయడం, చివరకు లాకప్ డెత్‌లకు పాల్పడటం వంటి దారుణాలు రాష్ట్రంలో జరుగుతున్నాయని జగన్ ఆరోపించారు. చంద్రబాబుకు అసలు మానవత్వం ఉందా? అని ధ్వజమెత్తారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు, విదేశీ పెట్టుబడులు తీసుకురావడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పెట్టుబడులను ఆకర్షించే చేతగాని ఈ ప్రభుత్వం... కేవలం అవినీతి, దోపిడీ రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తోందని దుయ్యబట్టారు. “రాష్ట్రానికి కొత్తగా విదేశీ పెట్టుబడులు రావడం లేదు కానీ, ఇక్కడ దోచుకున్న సొమ్ము మాత్రం విదేశాలకు వెళ్తోంది” అంటూ జగన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### పాలనపై చర్చకు సిద్ధం.. తేదీ చెప్పండి

# రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వీకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రస్తుత పాలన, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని ఆయన ప్రకటించారు. ఈ చర్చకు సంబంధించిన తేదీ, సమయాన్ని ఖరారు చేయాలని ఆయన ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గడువులో సగం కాలం పూర్తయినా, చెప్పుకోవడానికి ఒక్క విజయం కూడా లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో వరి సాగు 2014-15 నాటికి ఉన్న 26 లక్షల హెక్టార్ల నుంచి, పాలన ముగిసే సమయానికి 59 లక్షల హెక్టార్లకు పెరిగిందని గుర్తు చేశారు. కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి గత ప్రభుత్వంపై నిందలు వేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. తాము అధికారం నుంచి దిగిపోయే నాటికి రాష్ట్ర అప్పు రూ. 3.5 లక్షల కోట్లు మాత్రమేనని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రి 72 సార్లు ఢిల్లీ పర్యటనలు ఎందుకు చేశారని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ, ప్రెస్ క్లబ్ లేదా జూబ్లీహిల్స్ ప్యాలెస్.. వేదిక ఏదైనా చర్చకు తాను వస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ చర్చకు రేవంత్ రెడ్డి లేదా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వచ్చినా తనకు అభ్యంతరం లేదన్నారు. “ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో సహా నిరూపించడంలో నేను విఫలమైతే, రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటాను” అని కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు.


# తమిళ రాజకీయాల్లో కీలక మలుపు.. డీఎంకే మాజీ మిత్రులతో సీఎం విజయ్ భేటీ

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్, వీసీకే, ఎండీఎంకే, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) వంటి పార్టీలతో విజయ్ కీలక భేటీ నిర్వహించారు. ఎన్నికల అనంతరం తమకు మద్దతు ప్రకటించిన పార్టీలకు కృతజ్ఞతలు తెలిపేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు అధికారికంగా చెబుతున్నప్పటికీ, దీని వెనుక లోతైన రాజకీయ ప్రయోజనాలు ఉన్నట్లు తెలుస్తోంది. రానున్న ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పటిష్టమైన ‘లౌకిక కూటమి’ని నిర్మించడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. 2026 ఏప్రిల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించినప్పటికీ, మ్యాజిక్ ఫిగర్‌కు స్వల్ప దూరంలో నిలిచింది. ఇతర పక్షాల అండతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విజయ్, ప్రస్తుతం తన అధికారాన్ని సుస్థిరం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. మరోవైపు అన్నాడీఎంకే నుంచి వలసల పరంపర కొనసాగుతోంది. తాజాగా కరూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఎం.ఆర్. విజయభాస్కర్ తన పదవికి రాజీనామా చేసి టీవీకేకు మద్దతు ఇచ్చేందుకు సిద్ధపడటం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుంచి అన్నాడీఎంకేను వీడిన ఆరో ఎమ్మెల్యే ఈయనే కావడం విశేషం. తాజా పరిణామంతో అసెంబ్లీలో ఆ పార్టీ బలం మరింత క్షీణించింది. రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలపై డీఎంకే అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీవీకే ప్రభుత్వం అస్థిరతతో కొట్టుమిట్టాడుతోందని, ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి అధికారాన్ని నిలబెట్టుకుంటోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అతి త్వరలోనే ముందస్తు ఎన్నికలు వస్తాయని జోస్యం చెప్పారు. అయితే, వ్యూహాత్మక పొత్తులు, ఉపఎన్నికల్లో విజయాల ద్వారా పూర్తిస్థాయి మెజారిటీని సాధించి, తమిళనాడు రాజకీయాలపై తనదైన ముద్ర వేయాలని విజయ్ పట్టుదలతో ముందుకు సాగుతున్నారు.

### వచ్చే ఎన్నికలు ‘మావిగన్ వర్సెస్ అమరావతి’..

# చూసుకుందాం: జగన్



అమరావతి: ఏపీ రాజధాని అమరావతిని వైసీపీ అధినేత జగన్ మరోసారి తిరస్కరిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము మావిగన్ కే కట్టుబడి ఉన్నామని... వచ్చే ఎన్నికలు మావిగన్ వర్సెస్ అమరావతి అని ఆయన అన్నారు. మావిగన్ ప్రతిపాదనకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. మావిగన్ కు మద్దతు ఇచ్చేవారంతా వైసీపీకి ఓటు వేస్తారని చెప్పారు. ఈ రెండు రాజధానుల్లో ప్రజల మద్దతు దేనికి ఎక్కువగా ఉందో వచ్చే ఎన్నికల్లో తేలిపోతుందని అన్నారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ‘జగన్ అమరావతికి వ్యతిరేకం’ అంటూ కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తాను అమరావతికి వ్యతిరేకం కాదని చెప్పారు. అమరావతి పేరుతో చంద్రబాబు సాగిస్తున్న స్కామ్‌లను, అవినీతిని మాత్రమే తాను ప్రశ్నిస్తున్నానని చెప్పారు. అవినీతి లేని రాజధాని కావాలనేదే తన ఆకాంక్ష అని, అందుకే ఈ మావిగన్ ప్రతిపాదనను తీసుకొచ్చామని పేర్కొన్నారు. ఈ సరికొత్త ప్రతిపాదనకు మద్దతు ఇచ్చేవారంతా వైసీపీకే ఓటు వేస్తారని, వచ్చే ఎన్నికల మేనిఫెస్టోలో కూడా మావిగన్ ను చేరుస్తామని స్పష్టం చేశారు.

### జగన్‌ను జైలులో పెట్టాలనుకుంటే

# నిమిషం చాలు... చంద్రబాబు

అమరావతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంచలన కామెంట్స్ చేశారు. వైఎస్ జగన్‌ను జైలులో పెట్టాలని అనుకుంటే, తనకు ఒక్క నిమిషం పని అని అన్నారు. చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లాలోని చిల్లకూరు మండలం పున్నపువారిపాలెం గ్రామంలో నిర్వహించిన పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా 62.20 లక్షల మంది లబ్ధిదారులకు రూ.2,712 కోట్ల మేర భరోసా పెన్షన్లను చెల్లిస్తుందని తెలిపారు. ఎన్నికల్లో పెన్షన్ పెంచి చెల్లిస్తామని మాట ఇచ్చామని, ఆ మాట నిలబెట్టుకున్నామని చెప్పారు. ఇప్పటి వరకు రూ. 68,598 కోట్ల మేర లబ్ధిదారులకు భరోసా పెన్షన్లను పంపిణీ చేశాం. అర్హులందరికీ పెన్షన్లు అందజేస్తామని తెలిపారు. “వైఎస్ జగన్ అన్యాయంగా నన్ను జైలులో పెట్టాడు... నేను అతడిని జైలులో పెట్టాలంటే ఒక్క నిమిషం పని... నాకు చేతకాదా?, అనుభవం లేదా?... నా ఉద్దేశం అది కాదు... రాష్ట్రం ఇప్పటికే నష్టపోయింది, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనేదే నా లక్ష్యం. దేశంలో నంబర్ 1 రాష్ట్రంగా ఏపీ ఉండాలి. ప్రపంచంలోనే నంబర్ 1 జాతిగా తెలుగు జాతి ఉండాలనేదే నా ధ్యేయం” అని చంద్రబాబు పేర్కొన్నారు. గత పాలకులు నెల్లూరు జిల్లాను అశాస్త్రీయంగా విభజించారని సీఎం చంద్రబాబు నాయుడు విమర్శలు గుప్పించారు. గూడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో కలుపుతామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చామని... ఆ హామీని నెరవేర్చామని తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని రాపూరు, కలువాయిపురం, సైదాపురం మండలాలను కూడా నెల్లూరు జిల్లాలో కలిపామని చెప్పారు. విజయవాడలో సాయికృష్ణను అరెస్ట్ చేసిన తర్వాత మిస్ అయ్యారని... ఈ విషయం తన దృష్టికి రావడంతోని వెంటనే సిట్ ఏర్పాటు చేశానని తెలిపారు. పోలీసులకు కూడా టెన్షన్స్ ఉంటాయని అన్నారు. రౌడీలు పోలీసులను ఛాలెంజ్ చేస్తే... పోలీసులకు కూడా రోషం వస్తుందని, వాళ్లు మనుషులేనని అన్నారు. తాను సిట్ వేసి దర్యాప్తు జరిపించాలని చూస్తే... కుల ముద్ర వేసి వివాదం సృష్టించాలని చూశారని వైసీపీపై మండిపడ్డారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రకరకాల పోస్టులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ కూతుళ్ల మీద కూడా అసభ్యకరమైన పోస్టులు చేశారని... వారిని మానసిక క్షోభకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. వారు ఏం తప్పు చేశారని చంద్రబాబు ప్రశ్నించారు. ఇలాంటి పనులు చేసేవాళ్లు మనుషులేనా? అని మండిపడ్డారు. తాను తన జీవితంలో ఎప్పుడూ బాధపడలేదని చంద్రబాబు చెప్పారు. అయితే తన భార్యను అసెంబ్లీ సాక్షిగా దూషిస్తే... ఉక్కు మనిషినైనా తాను కూడా కుంగిపోయానని చెప్పారు. ఫస్ట్ టైమ్ తన జీవితంలో బాధపడ్డానని తెలిపారు. ఇది కుటుంబంపై ఉండే గౌరమని తెలిపారు. ఆడబిడ్డలపై సోషల్ మీడియాలో అసభ్యకరమైరన పోస్టులు చేస్తూ సైకోలు పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్ళు అసలు మనుషులేనా? అని సీఎం చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు.

# యాదగిరిగుట్టలో భూముల కేటాయింపు, తిరుమల విధానం స్టడీ చేయండి... సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

హైదరాబాద్: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పరిధిలో వివిధ మతాలకు భూముల కేటాయింపునకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పరిధిలో వివిధ మతాలకు భూముల కేటాయించడానికి సంబంధించి స్పష్టమైన విధానం రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రధానంగా భూ యాజమాన్యపు హక్కులు యాదగిరిగుట్ట దేవస్థానంకే ఉండాలని చెప్పారు. ఆలయం పరిధిలో భూముల కేటాయింపు విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుసరిస్తున్న విధానాన్ని అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. యాదగిరిగుట్టలో హరే రామ హరే కృష్ణ (చారిటబుల్) ఫౌండేషన్ కోసం మార్కెట్ ధర ప్రకారం భూమిని కేటాయించాలని సూచించారు. గుట్టపైన అతిథి గృహాల నిర్మాణం కోసం ముందుకు వచ్చే వారి జాబితా రూపొందించాలని, అతిథి గృహాల నిర్మాణాల్లోనూ టీటీడీ అనుసరిస్తున్న విధానాన్ని ఇక్కడ అనుసరించాలని... దశల వారిగా అనుమతులు మంజూరు చేయాలని చెప్పారు. కుల సంఘాలకు స్థలం కేటాయింపుపైన కూడా స్పష్టమైన నిబంధనలతో కూడిన విధానం రూపొందించాలని అన్నారు. ఆలయ పరిధిలోవివిధ అభివృద్ధి పనుల కోసం భూ సేకరణ కోసం తక్షణమే నిధులు మంజూరు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. యాదగిరిగుట్ట ఆలయం నిర్మాణానికి సంబంధించి ఇంజనీర్ల కమిటీ ఇచ్చిన నివేదికను సమగ్రంగా అధ్యయనంచేసి వారంలో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అలాగే పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్య విధానంలో టూరిజం సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి...

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో రాష్ట్రంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో జరిగిన కార్యక్రమంలో హెచ్‌డీఎఫ్‌సీ సమకూర్చిన రెండు అంబులెన్స్‌లకు సీఎం రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. భూపాలపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఎంఆర్ఐ స్కానర్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. మహిళా స్వయం సహాయక సంఘాల నుంచి రుణాల చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయని... అందుకే మహిళా సంఘాలకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని చెప్పారు. స్వయం సహాయక సంఘాలతో లాజిస్టిక్ పార్కులు, గోడౌన్లు, రైస్ మిల్లులు ఏర్పాటు చేస్తున్నామని... అందుకోసం పెద్ద ఎత్తున రుణాలివ్వాలని కోరారు.

### టీఆర్ఎస్...టైటిల్ వార్... కవిత పార్టీకి షాక్...

### కవిత పార్టీ పేరుపై అభ్యంతరాల వెల్లువ..

# ఈసీకి 700 ఫిర్యాదులు




హైదరాబాద్: కల్వకుంట్ల కవిత స్థాపించిన నూతన రాజకీయ పార్టీ పేరుపై సందిగ్ధత కొనసాగుతోంది. ఆమె ప్రతిపాదించిన ‘తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)’ పేరుపై కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) దాదాపు 600 నుంచి 700 వరకు అభ్యంతరాలు అందాయి. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ అభ్యంతరాలను ప్రధానంగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు వ్యక్తం చేశారు. గతంలో ‘తెలంగాణ రాష్ట్ర సమితి’గా ఉన్న తమ పార్టీ పేరును ఇది పోలి ఉండటం వల్ల ప్రజల్లో గందరగోళం తలెత్తే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు అభ్యంతరాలపై కవిత పార్టీ ప్రతినిధులు ఈసీకి వివరణ ఇచ్చారని, మిగిలిన వాటికి కూడా సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం. తెలంగాణ ఉద్యమంలో ‘టీఆర్ఎస్’ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. 2026 ఏప్రిల్ నెలాఖరులో కవిత తన నూతన పార్టీని ప్రకటించిన సమయంలో, ఈ పేరుపై రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. అనంతరం, ఈసీఐ అభ్యంతరాల స్వీకరణకు 30 రోజుల గడువు ఇచ్చింది. జూన్ నెలలో బీఆర్ఎస్ పార్టీ అధికారికంగా అభ్యంతరం వ్యక్తం చేయడంతో పాటు, సోలాపూర్‌కు చెందిన మరో సంస్థ కూడా ఇదే తరహా పేరు కోసం దరఖాస్తు చేసుకోవడంతో ఈ ప్రక్రియ మరింత సంక్లిష్టంగా మారింది. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం అందిన అన్ని అభ్యంతరాలను, వాటికి లభించిన వివరణలను క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. రాజకీయ పార్టీల పేర్లు, గుర్తుల నిబంధనలకు అనుగుణంగా, ఓటర్లలో ఎలాంటి అయోమయం లేకుండా చూసేందుకు సమీక్ష నిర్వహించిన తర్వాతే ఈసీ తన తుది నిర్ణయాన్ని ప్రకటించనుంది.

## సోమలగూడూర్ లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన జి వెంకట్రామిరెడ్డి



నందవరం,శివసూర్య జూలై 1:మండల పరిధిలోని సోమలగుడూరు గ్రామంలో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమలగూడూరు గ్రామంలో భరోసా పెన్షన్లు జూలై ఒకటో తారీఖున



ఉదయమే మండల టిడిపి నాయకుడు జి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారులకు వితంతు ,వికలాంగుల, వృద్ధాప్య పింఛన్లు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పేదలకు అభివృద్ధి దిశగా ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కే వెంకట్రామిరెడ్డి, చాకలి చంద్ర, తెలుగు వీరేష్, మునిస్వామి, బూత్ కన్వీనర్లు సచివాలయ సిబ్బంది సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## మత్స్యకార సంక్షేమ సమితి -- నంద్యాల జిల్లా నూతన కమిటీ అధ్యక్షుడిగా పత్తికొండ బాలాజీ





నంద్యాల, శివసూర్య, జూలై 1:నంద్యాల జిల్లా మత్స్యకార సంక్షేమ సమితి నూతన కమిటీని పత్తికొండ బాలాజీ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కమిటీ పదవులను క్రింది విధంగా కేటాయించారు.గౌరవ అధ్యక్షుడు: వెంకటేశ్వర విద్యా మందిర్ అధినేత వెంకటరాముడు గౌరవ సలహాదారు: లక్కబోయిన ప్రసాద్ (మార్కెట్ ప్రసాద్) జిల్లా కన్వీనర్: తెలుగు వెంకటలక్ష్మి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్: సుంకరి రాజు రాష్ట్ర కార్యదర్శి: అనగల శ్రీనివాసులు రాష్ట్ర ఉపాధ్యక్షులు: పుట్టా శివ రాష్ట్ర కన్వీనర్: తెలుగు అరుణకుమారి జిల్లా ఉపాధ్యక్షులు: తెలుగు సరస్వతి జిల్లా కార్యదర్శులు: దస్తపురి వెంకటలక్ష్మి గారు, శీలం రవి జిల్లా ఖజాంచి (ట్రెజరర్): రమేష్ కుమార్ జాయింట్ ట్రెజరర్: పత్తికొండ ధనలక్ష్మి అలాగే కార్యవర్గ సభ్యులుగా దస్తపురి వెంకటరమణ , తెలుగు శ్రీనివాసులు మరియు ఇతరులను ఎంపిక చేయడం జరిగింది.ఈ నూతన కమిటీ మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తుందని ఆశిస్తున్నాము.

## ఎమ్మార్పీఎస్ గో టు విలేజ్ కార్యక్రమం విజయవంతం -- ఐక్యతే మాదిగ జాతి బలం



హొళగుంద శివసూర్య న్యూస్ జులై 1: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "గో టు విలేజ్" కార్యక్రమంలో భాగంగా ఈరోజు హొళగుంద మండలంలోని హెబ్బ్నూరు క్యాంపు, నాగరకన్వి, మార్లమడికి గ్రామాలలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా నాయకులు పకీరప్ప మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షులు సి.హెచ్. దేవప్ప మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎస్. కెంచప్ప మాదిగ, డివిజన్ అధ్యక్షుడు పంచగుండు వెంకటేష్, గోవర్ధన్ పాల్గొని మాట్లాడారు.వారు మాట్లాడుతూ, మాదిగ జాతి అభివృద్ధికి విద్యే ప్రధాన ఆయుధమని, ప్రతి కుటుంబం తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి ఉద్యోగాలు, ఉన్నత స్థానాలు సాధించేలా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కులం, పార్టీ, వ్యక్తిగత విభేదాలను పక్కనబెట్టి మాదిగలందరూ ఐక్యంగా నిలబడితేనే మన హక్కులు, మన వాటా, మన గౌరవం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో బలపడినప్పుడే సమాజానికి నిజమైన గుర్తింపు లభిస్తుందని తెలిపారు.అదేవిధంగా ఈ నెల 7వ తేదీన జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం మరియు



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి జన్మదినాన్ని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేసి, అన్నగారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి మాదిగ కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని, జాతి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పే విధంగా వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నాగరకన్వి వెంకటేష్, పల్లి ఈరన్న, హనుమప్ప, కోయిలతోట నాగరాజ్, గ్రామ కమిటీ నాయకులు ప్రసాద్, ఉలగప్ప, మధుగప్ప, శివప్ప, శాంతప్ప, చంద్రప్ప, శేఖర్, హనుమంతు, ఈరన్న, నాగరాజు, రాముడు, మహేష్తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాచాపురం లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన మండల టీడీపీ అధ్యక్షులు కాశీంవలి



నందవరం,శివసూర్య,జూలై 1:మండల పరిధిలోని మచాపురంలో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మాచాపురం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు జూలై ఒకటో తారీఖున ఉదయమే మండల టీడీపీ అధ్యక్షులు కాశీంవలి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారులకు వితంతు ,వికలాంగుల, వృద్ధాప్య పింఛన్లు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూటమి



ప్రభుత్వం పేదలకు అభివృద్ధి దిశగా ముందుకెళ్తుందన్నారు. . కార్యక్రమంలో పులచింత బండి గురుస్వామి మండల కమిటీ సభ్యులు శంకరమ్మ,లచ్చప్ప నాయుడు, జగ్గాపురం నరసింహులు,నగేష్ నాయుడు బడిసావలి,వెంకట రాముడు, తిమ్మయ్య కాలేవు దావీదు,రంజాన్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## వికసి భారత్ వైపు దేశ ప్రధాని నరేంద్ర మోడీ అడుగులు

-- ప్రతినెల ఇస్తున్నటువంటి 4000 రూపాయలు పింఛన్లు లలో 1500 రూపాయలు కేంద్ర ప్రభుత్వానిదేలి భారతీయ జనతా పార్టీ చిట్టచివరి వ్యక్తి కూడా ఫలాలు అందాలని ( అంత్యోదయ )సిద్ధాంతాన్ని అమలు చేస్తున్న విషయాన్ని కై వికసిత్ భారత్ వైపు ప్రధాని నరేంద్ర మోడీ అడుగులు



ఎమ్మిగనూరు,శివసూర్య, జూలై 1:కూటమి ప్రభుత్వం ఇస్తున్నటువంటి 4000 రూపాయలు సామాజిక పింఛన్లు లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ 1500 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. దీని ప్రకారం ఎమ్మిగనూరు నియోజకవర్గం లో దాదాపుగా 30,000 పింఛన్లు ఉన్న లబ్ధిదారులకు 4,50,00000 నాలుగు కోట్ల 50 లక్షలు ప్రతి నెల ఇవ్వడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు వాల్మీకి దయాసాగర్ ఈరోజు ఎమ్మిగనూరు పట్టణం 104వ బూత్ నందు ఉన్న లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. దయాసాగర్ మాట్లాడుతూ ఎమ్మిగనూరులో ఉన్న అన్ని వార్డులలో వార్డు సభ్యులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి అధికారితో కలిసి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని.అదేవిధంగా నాలుగు మండలాల్లో ఉన్న నాయకులు కూడా మీ యొక్క గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేశారు.

## ఎమ్మిగనూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ - 12వ వార్డ్ టిడిపి ఇన్చార్జి గట్టు అల్తాఫ్



ఎమ్మిగనూరు,శివసూర్య, జూలై 1:: ఎమ్మిగనూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు 12వ వార్డు, 11వ వార్డు నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు జూలై ఒకటో తారీఖున ఉదయమే వార్డు ఇన్చార్జి గట్టు అల్తాఫ్, గట్టు రఫీక్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారులకు వితంతు ,వికలాంగుల, వృద్ధాప్య పింఛన్లు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పేదలకు అభివృద్ధి దిశగా ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ మునిస్వామి పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయండి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు,శివసూర్య,జూలై 01:- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కోడుమూరు మండల కేంద్రంలోని తేరు బజార్ కాలనీలో పర్యటించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నమోదు పై కలెక్టర్ మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోడుమూరు మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా డిజిటైజేషన్ ప్రక్రియ ఎంత శాతం నమోదైందని కలెక్టర్ సంబంధిత తహసీల్దార్ ని అడిగి తెలుసుకున్నారు. డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేసి నిర్దేశించిన గడువులోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బిఎల్వో చేస్తున పనితీరును కలెక్టర్ పరిశీలించి ఎన్యూమరేషన్ ఫామ్ లో కుటుంబ సభ్యుల చేరికలు ఎలా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో కోడుమూరు మండల తహసిల్దార్ నాగరాజు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.**

# బాలల భద్రత, ఆరోగ్యం, సంక్షేమంపై నాణ్యమైన సేవలు అందించాలి

### స్కానింగ్ కేంద్రం, ప్రభుత్వ సర్వజన వైద్యశాల, బాలసదనాన్ని ఆకస్మికంగా తనిఖీలు

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ ఏ.వి.ఎస్. సూర్యనారాయణ రాజు



కర్నూలు,శివసూర్య,జూలై 01:బాలల హక్కుల పరిరక్షణ, వారి ఆరోగ్యం, భద్రత, సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావులేదని, బాలలకు సేవలందిస్తున్న ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థ చట్టబద్ధమైన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ ఏ.వి.ఎస్. సూర్యనారాయణ రాజు స్పష్టం చేశారు.జిల్లా పర్యటనలో భాగంగా



కమిషన్ సభ్యులు డా. ధోని శ్రీనివాసమూర్తి, చల్లా మధుసూదనరావులతో కలిసి నగరంలోని గాయత్రి ఎస్టేట్‌లో ఉన్న అశోక్ స్కానింగ్ కేంద్రం, ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని మాతా--శిశు సంరక్షణ విభాగం, కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలోని దామోదరం సంజీవయ్య బాలసదనంలను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి సేవలు, రికార్డులు, నిర్వహణ తీరును పరిశీలించారు.స్కానింగ్ కేంద్రంలో రికార్డుల పరిశీలన -- ప్రతి మూడు నెలలకు తనిఖీలు తప్పనిసరి మొదటగా నగరంలోని గాయత్రి ఎస్టేట్‌లో ఉన్న అశోక్ స్కానింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కమిషన్ చైర్‌పర్సన్, జిల్లా వ్యాప్తంగా ఎన్ని స్కానింగ్ కేంద్రాలు పనిచేస్తున్నాయంటూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ప్రశ్నించారు. దీనికి స్పందించిన అధికారులు జిల్లాలో 278 స్కానింగ్ కేంద్రాలు, కర్నూలు నగరంలో 208 కేంద్రాలు పనిచేస్తున్నట్లు వివరించారు. ప్రతి స్కానింగ్ కేంద్రాన్ని సంబంధిత అధికారులు మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా తనిఖీ చేసి పర్యవేక్షించాలని చైర్‌పర్సన్ ఆదేశించారు. రోజుకు నిర్వహించే స్కానింగ్‌ల సంఖ్య, నమోదు విధానం, ఆన్‌లైన్ రికార్డులు, లైసెన్సుల నిర్వహణ, సంబంధిత పత్రాలను స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ కేసులు గుర్తించిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్--1098కు సమాచారం అందించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. (గ్రాజూచీణు) చట్టం, పోక్సో (గూజూజూ) చట్టం నిబంధనలపై వైద్యులు, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వాటిని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.

### పిల్లలకు మెరుగైన వైద్యం -- పోషకాహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

అనంతరం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని మాతా--శిశు స ం ం క ణ విభాగాన్ని సందర్శించి ఎస్ఎన్‌యూ--1, ఎస్ఎన్‌యూ--2, పౌష్టికాహార పునరావాస కేంద్రంలను పరిశీలించారు. చికిత్స కోసం ఏ ప్రాంతాల నుంచి రోగులు వస్తున్నారంటూ ఆరా తీయగా, అనంతపురం, నంద్యాల జిల్లాలతో పాటు తెలంగాణ ప్రాంతం నుంచి కూడా చిన్నారులు చికిత్స కోసం వస్తున్నట్లు అధికారులు వివరించారు. కొంతమంది చిన్నారులు తక్కువ బరువుతో ఉండటానికి గల కారణాలను అడిగి తెలుసుకున్న చైర్‌పర్సన్, తల్లిదండ్రులకు సరైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించి అక్కడ అందించే పౌష్టికాహారాన్ని వినియోగించుకునేలా చూడాలని తల్లులకు సూచించారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన వైద్యసేవలు అందించాలని, వైద్యంలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### బాలసదనంలో వసతులు, ఆహార నాణ్యతపై పరిశీలన

తదుపరి కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలోని దామోదరం సంజీవయ్య బాలసదనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు నివసించే గదులు, పడక గదులు, స్టోర్‌రూమ్, స్టాక్ రిజిస్టర్, ఇతర నిర్వహణ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, అవసరమైన సరుకుల వివరాలను స్టాక్ రిజిస్టర్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. బాలసదనంలో పరిశుభ్రత, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల్లో దేశభక్తి, విలువలు పెంపొందించాలి ఈ సందర్భంగా బాలసదనంలోని విద్యార్థులతో చైర్‌పర్సన్, కమిషన్ సభ్యులు ఆత్మీయంగా ముచ్చటించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, సేవాభావం, క్రమశిక్షణతో ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అలాగే యోగాసనాల ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన జీవనశైలి, ప్రతిరోజూ వ్యాయామం చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. విద్యార్థులు తమకు స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రల పుస్తకాలు, కథల పుస్తకాలు, యోగాపై పుస్తకాలు అందించాలని కోరగా, వారి అభ్యర్థనను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని



కమిషన్ చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. బాలల హక్కుల పరిరక్షణ, ఆరోగ్యం, విద్య, పోషకాహారం, భద్రత వంటి అంశాల్లో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి పిల్లలకు ఉత్తమ సేవలు అందించాల్సిన బాధ్యత అందరిదని ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ ఏ.వి.ఎస్. సూర్యనారాయణ రాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, డిఎంహెచ్వో (ఇంచార్జి) డాక్టర్ భాస్కర్, జి.జి.హెచ్. సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిసిహెచ్ డాక్టర్ జఫ్రుల, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శారద తదితరులు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి డీ.డీ.ఎన్.ఏస్. ఆధ్వర్యంలో చాలీసా విష్ణు సహస్రనామం



జోగులాంబ, శివసూర్య జులై 1 గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ భరత్‌నగర్ కాలనీలో వికాస తరంగిణి సభ్యులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యుల స్వగృహంలో వికాస తరంగిణి, అర్చక సంఘం మరియు హెల్పింగ్ హాండ్స్ సభ్యుల ఆధ్వర్యంలో సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం, ఆంజనేయ స్వామి దండకం పారాయణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీమహావిష్ణువు మరియు ఆంజనేయ స్వామి వారి నామస్మరణలో మునిగిపోయారు. ప్రతిరోజూ చక్రవర్తి చార్యుల స్వగృహంతో పాటు శ్రీలేఖ కిరాణం ప్రాంగణంలో కూడా ఆంజనేయ స్వామి దండకం, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించబడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, విష్ణు సహస్రనామం, హనుమాన్ చాలీసా మరియు ఆంజనేయ స్వామి దండకం పారాయణం చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం, ధైర్యం మరియు దైవానుగ్రహం లభిస్తాయని పేర్కొన్నారు. భక్తులు నిత్యం భగవన్నామ స్మరణ చేయాలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని జీవితాన్ని ధన్యంగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, అర్చక సంఘం ప్రతినిధులు, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు."""""

## ప్రమాణ స్వీకారోత్సవాల్లో పాల్గొన్న అర్చక సభ్యులందరికీ ధన్యవాదాలు -- వాసుదేవ శర్మ



నల్గొండ, శివసూర్య, జూలై 1: తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో నిన్న నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన అర్చక సభ్యులందరికీ రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ శుభాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, అర్చక బంధువులు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమం విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## డి.డి.ఎన్.ఎస్ రాష్ట్ర సంఘంలో జిల్లాకు ప్రాధాన్యం ఇవ్వడం సంతోషదాయకం : అధ్యక్షులు చక్రవర్తి చార్యులు





గద్వాల, శివసూర్య, జూలై 1: తెలంగాణ ధూప దీప నైవేద్య రాష్ట్ర సంఘంలో ధూప దీప నైవేద్య రాష్ట్ర సంఘం జోగులాంబ గద్వాల జిల్లాకు నలుగురికి ప్రాధాన్యం కల్పించడం ఎంతో ఆనందదాయకమని జిల్లా అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు తెలిపారు. రాష్ట్ర సంఘంలో సేవ చేయాలనే ఆసక్తి కలిగిన వారికి రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ జోగులాంబ గద్వాల జిల్లాకు నలుగురికి అవకాశం కల్పించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాసుదేవ శర్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ జిల్లా అర్చక సంఘ సభ్యులందరికీ శుభాభివందనాలు తెలిపారు. అదేవిధంగా కమిటీలో పనిచేయాలనే ఆసక్తి కలిగి ముందుకు వచ్చే ఇతర సభ్యుల పేర్లను కూడా రాష్ట్ర సంఘానికి సిఫారసు చేస్తామని వెల్లడించారు. రాబోయే రోజుల్లో మనపై ఉన్న బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సంఘ పటిష్టతకు కట్టుబడి పనిచేస్తామని ఈ సందర్భంగా ఆచార్య చక్రవర్తి చార్యులు తెలియజేశారు.

## కుసుమాహార జయంతి లో శ్రీ గుంటిరంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు ఆచార్య



ఐజ, శివసూర్య జూలై 1: జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ ఆరవ వార్డు తుపత్రాల గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి గుంటిరంగనాథ స్వామికి అధిక జ్యేష్ట మాసం కుసుమహార జయంతి బహుళపద్యమి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి గుంటిరంగనాథ స్వామికి పట్టణ మరియు గ్రామప్రజలందరూ భక్తిశ్రద్ధలతో కేశవ నామాలతో రామానుజాచార్యఅష్టోత్తర శతనామావళి స్మరించుకొని భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి యొక్క గోవిందం భజగోవిందం హనుమాన్ చాలీసా విష్ణు సహస్ర నామావళి అష్టోత్తరాలు పల్లకి సేవతో ఊరేగింపుగా భక్తాదులందరూ భక్తి ప్రపత్తులతో కార్యక్రమాలు నిర్వహించి భక్తులు స్వామివారికి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. అనంతరం స్వామివారికి కాయ కర్పూరాలు తీర్థప్రసాదాలను సమర్పించుకొని మొక్కులను చెల్లించుకుని అనంతరం ఆలయ అర్చకులు ఆచార్య శ్రీ వైష్ణవం చక్రవర్తి చార్యులు భక్తాదులందరికీ ఆశీర్వచనాలు మంగళా శాసనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్రాములు రమేష్ కౌన్సిలర్ మహేశ్వరివెంకన్నగౌడ్ రఘు శంకర్ ఆంజనేయులు వీరేష్ పాండు అమర్ సరస్వతి చిన్నఆంజనేయులు గ్రామ ప్రజలు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## అయిజ లో డాక్టర్స్ కు సన్మానం.



అయిజ (శివ సూర్య ) ఐజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్స్కు ఘన సన్మానం. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ,జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పి హెచ్ సి నందు డాక్టర్స్ మరియు ఏఎన్ఎం లకు సన్మానం చేశారు.వైద్యో నారాయనో హరి అని వైద్యుడు దేవుని తో సమానమని, ముఖ్యంగా కరోనా విపత్తు సమయంలో ప్రాణాలు, కుటుంబం లెక్క చేయకుండా ప్రజలకు వైద్యం చేస్తూ చాలా మంది వైద్యులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది అని అదేవిధంగా వారు 24 గంటలు అందుబాటులో ఉంటారని ముఖ్యంగా కరోనా సమయంలో, ఏఎన్ఎం, లు ఆశా వర్కర్లు ఇంటి ఇంటికి తిరిగి మందులు ఇచ్చే సమయం లో చాలా మంది ప్రాణాలు కోల్పోయారని కాబట్టి ప్రతి ఒక్కరూ డాక్టర్స్ మరియు ఏఎన్ఎం లు ఆశా వర్కర్ల కు సంతాపం తెలియజేయాలి మరియు జూలై 1 వ తేదీ న డాక్టర్స్ డే సందర్భంగా వీలైన చోట మీకు సమీపంలో ఉన్న డాక్టర్స్ మరియ సిబ్బంది ని సన్మానం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అయిజ పట్టణ, మండల అధ్యక్షులు తెలుగు నర్సింహా,గోపాలకృష్ణ నాయకులు లక్షణ్ గౌడ్,భీమన్న,ఖుషీ,నేత్రా,దేశు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులందరికీ శుభాకాంక్షలు. సర్పంచ్ బుడకల వజ్రమ్మ.



జోగులాంబ గద్వాల జిల్లా.(శివసూర్య ) ప్రతి గ్రామంలో వైద్యుల సేవలు అమోఘం. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన మాచర్ల సర్పంచ్ బుడకల వజ్రమ్మ. ప్రతి గ్రామంలో వైద్యులు ఉండటం వల్ల, ప్రజలందరూ సుఖంగా ఉన్నారని అన్నారు. అలాగే వైద్య వృత్తి వైద్యులందరికీసాహసోపేతం అయినా వృత్తిగా, వారు ప్రతి దినం ప్రజలందరికీ సేవ చేయడం చాలా గొప్ప విషయమని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వైద్యులందరూ భగవంతునితో సమానమని సమాజంలో వారికి ప్రత్యేక గౌరవం గుర్తింపు ఉందని, వారి సేవలు నిరంతరం ప్రజా సంక్షేమంపై, ప్రజల ఆరోగ్యంపై ఉండాలని కోరుకుంటున్నట్లు సర్పంచ్ వజ్రమ్మ తెలియజేశారు. జిల్లా మరియు ప్రతి గ్రామంలో ఉన్న వైద్యులందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేశారు.

## కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలు గుడిసె ఆదికృష్ణమ్మ ఘనంగా జన్మదిన వేడుకలు..!

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో...

శివసూర్య న్యూస్ జూలై 1 :కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ గారి జన్మదిన వేడుకలు వారి నివాసంలో అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. . ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్ గారు, టీడీపీ యువనాయకులు ఈబీజీ రాజేంద్ర గారు కలిసి గుడిసె ఆది కృష్ణమ్మ గారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి, పూలహారం వేసి, స్వీట్లు తినిపిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే టీడీపీ సీనియర్ నాయకులు ఎస్. పంపాపతి గారు, యారిస్వామి గారు, దిడి వెంకటేష్ గారు, టీడీపీ మండల మైనారిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహ్మాన్ గారు కూడా శాలువాతో ఘన సన్మానం చేసి తమ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ హాలి మాజీ సర్పంచ్ సుధాకర్ గారు, రామాంజి గారు, సింధువలం మల్లి గారు, టీడీపీ మైనార్టీ మండల అధ్యక్షులు ముల్లా మొయిన్ గారు, ఎం. హుస్సేన్ పీరా గారు, కానయ్య గారు, వీరేష్ గారు తదితరులు పాల్గొని గుడిసె ఆది కృష్ణమ్మ గారికి స్వీట్లు తినిపిస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు గుడిసె ఆది కృష్ణమ్మ గారు మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నాయకుల సందడి, కార్యకర్తల హర్షధ్వానాలు, శుభాకాంక్షల వెల్లువ మధ్య జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా, విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు దిడి నాగప్ప గారు, ధిడి మలయ్యా గారు, టీడీపీ సూరన గారు, మాజీ సర్పంచ్ సుధాకర్ గారు, రామాంజి గారు, సింధువలం మల్లి గారు, కానయ్య గారు, వీరేష్ గారు తదితరులు పాల్గొని శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ గారికి శాలువాతో ఘనంగా సత్కరించి, స్వీట్లు తినిపిస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అవ్వాతాతల ముఖాల్లో చిరునవ్వులు నింపుతున్న ఎన్టీఆర్ భరోసా

ఇంటింటికీ పెన్షన్లు అందించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్ మరియు టిడిపి నాయకులు



హొళగుంద శివసూర్య న్యూస్ జూలై 1 :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక "ఎన్టీఆర్ భరోసా" పథకం ద్వారా అవ్వాతాతలు, వికలాంగులు, వితంతువులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెలా గౌరవప్రదంగా పెన్షన్లు అందజేస్తూ కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలనను కొనసాగిస్తోంది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు హొళగుంద మండలం ఈర్లకట్ట కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్



గారు మరియు నాయకులు పాల్గొని సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్లను అందజేశారు. అలాగే టీడీపీ సీనియర్ నాయకులు ఎస్ పంపపతి గారు, యారిస్వామి గారు, డిఎస్ బాషా గారు ,ధిడి వెంకటేష్ గారు, ముల్ల వలి గారు,బుడగజంగాల రామాంజి గారు, టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షులు ముల్లా మొయిన్ గారు, టీడీపీ యువనాయకులు పంచగుండిగ వెంకటేష్ గారు, సురేష్ గారు,ఈబాదుల్లా , అలాగే సచివాలయ సిబ్బంది నాయక్ గారు, జీలన్ గారు పాల్గొని లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తూ, తమకు ప్రతి నెలా గౌరవంగా పెన్షన్ అందిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యం. ప్రతి ఇంటికీ భరోసా, ప్రతి కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసాతో చిరునవ్వులు పంచుతున్న తెలుగుదేశం పార్టీ.

## రూ .18.31 కోట్ల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

)మైలవరం నియోజకవర్గంలో రూ.18.31 కోట్ల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ నియోజకవర్గంలోని 5 మండలాల్లో 42,142 మందికి రూ.18.31 కోట్లు పంపిణీ మైలవరం మండలం: 9,349 మందికి రూ.4.05 కోట్లు, జి.కొండూరు: 8,362 మందికి రూ.3.61 కోట్లు విజయవాడ రూరల్: 7,594 మందికి రూ.3.31 కోట్లు, రెడ్డిగూడెం: 7,026 మందికి రూ.3.01 కోట్లు కొండపల్లి: 5,153 మందికి రూ.2.28 కోట్లు, ఇబ్రహీంపట్నం: 4,658 మందికి రూ.2.01 కోట్లు మంజూరు రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు వివిధ కేటగిరీలలో పింఛన్లు: ఎమ్మెల్యే వసంత అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో అత్యధిక పింఛన్లు ఇస్తున్నాం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ సూపర్ సిక్స్ హామీల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే వసంత ఎన్టీఆర్ భరోసా, దీపం-2.0, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ అమలు చేస్తున్నామన్నారు అన్న క్యాంటీన్ల పునఃప్రారంభంతో పేదల కడుపు నిండుతోంది: ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ సమన్వయంతో రాష్ట్రాభివృద్ధి అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి రాజధాని నిర్మాణం వేగంగా కొనసాగుతోంది: ఎమ్మెల్యే వసంత కార్యక్రమంలో పాల్గొన్న జనసేన ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), అధికారులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ద్వారకాతిరుమల తెలుగుదేశం నాయకులు

ద్వారకాతిరుమల గ్రామంలో పర్యటించి, అక్కడ ఉన్నటువంటి సమస్యలు తెలుసుకొని, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి కార్యక్రమంలో పాలుగోన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరావు గోపాలపురం నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి వెంకటరత్నం (రత్నాజీ) ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మటపర్తి రూపేష్ కుమార్ (బద్రి ), గ్రామ టీడీపీ ఉపాధ్యక్షులు గువ్వలమావుళ్ళు గ్రామ టీడీపీ ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు పాకనాటి శ్రీమన్నారాయణ బూత్ ఇంచార్జి వరిగేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు ఇమ్మడి రత్నాజీ మాట్లాడుతూ గోపాలపురం నియోజకవర్గం ద్వారక తిరుమల గ్రామ అభివృద్ధిలో మరువ లేనిదని గ్రామంలోసమస్యలు వెంటనే పరిష్కారం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ధన్యవాదాలు తెలియజేశారు

## ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 59వ డివిజన్ సింగ్‌నగర్ లూనా సెంటర్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితర లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్ నగదును అందజేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొండా మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ, ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుకునేలా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పెంపు, దీపం-2.0, తల్లికి వందనం, శ్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, ఉచిత ఇసుక విధానం, అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం వంటి పథకాలు పేద ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో ఇప్పటికే రూ350 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని, తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, విద్యుత్, విద్య, వైద్యం వంటి మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తూ ప్రతి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా నేరుగా వారి వద్దకే వెళ్లి పరిష్కరించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి రాజధాని నిర్మాణం, పెట్టుబడుల ఆకర్షణ, పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి కల్పనతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

## ప్రజల కష్టాలను తెలుసుకుని స్వయంగా పెన్షన్ అందజేసిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

గోపాలపురం నియోజవర్గం నల్లజర్ల మండలం పోతవరం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు స్వయంగా అందజేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా లబ్ధిదారుల యోగక్షేమాలను ఆప్యాయంగా అడిగి తెలుసుకుంటూ, వారి సమస్యలను విని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాము. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం. ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పారదర్శకంగా, సమయానికి చేరేలా మా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోంది. సమాజంలోని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రజాసేవను మరింత బాధ్యతగా కొనసాగిస్తాము. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రతి కుటుంబానికి భరోసా... ప్రతి అర్హుడికి సంక్షేమం..."ఇదే కూటమి ప్రభుత్వ సంకల్పం. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు పోతవరం సొసైటీ చైర్మన్ పసుమర్తి ప్రభాకర్ రావు నల్లజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతినసత్యనారాయణ , గోపాలపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పసుమర్తి రతీష్ గారు, జెడి గారు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు

## ప్రజల నాయకుడు దొడ్డిగర్ల సువర్ణ రాజు జన్మదిన వేడుకలు

గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు ద్వారకాతిరుమల జన్మదినోత్సవ సందర్భంగా ముందుగా ద్వారకా తిరుమల వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వేద మండపము వద్ద వెద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ద్వారక తిరుమల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్వర్గీయ వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ నాలుగు మండలాల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## వివాదాస్పద భూమి ప్రభుత్వం ఆధీనంలోనే ఉంది ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి ఉప దేవాలయమైన తిమ్మాపురం సంతాన వేణుగోపాల స్వామి వారి ఆలయం వద్ద ఉన్న వివాదాస్పద భూమిపై స్పందించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రస్తుతం వివాదాస్పద భూమి ప్రభుత్వం ఆధీనంలో ఉందని వెల్లడి వివాదాస్పద భూమి సేవా సంఘం మీద పేరు మార్చినట్టు తెలియగానే ప్రభుత్వం స్పందించింది దానిని వెంటనే సరి చేశారు. విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడి. డాక్యుమెంట్లు పరిశీలన అనంతరం భూమి విషయంలో నిర్ణయం తీసుకుంటారు అప్పటివరకు ప్రభుత్వం అధీనంలోనే వివాదాస్పద భూమి ఉంటుందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలియజేశారు

## "వృద్ధురాలి ఇంట్లోకి చేరిన వర్షపు నీరు, మట్టి." దీనావస్థలో సద్మేక బక్కుబాయి.. అధికారులు ఆదుకోవాలని వేడుకోలు.

కుకుడాలో ఆలయ నిర్మాణ

పనుల నేపథ్యంలో ఇబ్బందులు.

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలం కుకుడా గ్రామపంచాయతీ పరిధిలోని రంగనాయక స్వామి, జోడాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనుల నేపథ్యంలో ఓ వృద్ధురాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. ఆలయ నిర్మాణం కోసం పరిసర ప్రాంతాల్లో ఉన్న కొట్టాలు, పందిర్లు తొలగించి ఆ ప్రదేశంలో మట్టి పోయడంతో పక్కనే నివసిస్తున్న సద్మేక బక్కుబాయి ఇంటికి ఇబ్బంది ఏర్పడింది. రాత్రి కురిసిన భారీ వర్షానికి మట్టి, వర్షపు నీరు ఇంట్లోకి చేరి ఇల్లు మొత్తం బురదమయంగా మారింది. వృద్ధురాలు బక్కుబాయి ఒంటరిగా జీవిస్తున్నారని, ఆమెకు సహాయం చేసేందుకు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారిందని స్థానికులు తెలిపారు. ఇంట్లో ఉండలేని పరిస్థితి రావడంతో చుట్టుపక్కల వారి ఇళ్లలో ఆశ్రయం పొందుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఆలయ నిర్మాణ పనులు చేపట్టే సమయంలో పక్కనున్న నివాసాలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బాధితురాలి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మండల అధికారులు, గ్రామ పెద్దలు వెంటనే స్పందించి సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇంట్లో పేరుకుపోయిన మట్టి, నీటిని తొలగించి వృద్ధురాలికి న్యాయం చేయాలని సద్మేక బక్కుబాయి అధికారులను వేడుకుంటున్నారు.

## 108అంబులెన్స్‌లో గర్భిణీ ప్రసవం తల్లి, బిడ్డ క్షేమం.

ఆపద సమయంలో ఆపద్బాంధవు లుగా నిలుస్తున్న108 అంబులెన్సు సేవలు....

-108 అంబులెన్స్ సిబ్బందికి కృత జ్ఞతలు తెలిపిన- బంధువులు.....

-జిల్లా ప్రజలు అత్యవసర108అం బులెన్స్ సేవలు వినియోగించు కో వాలి.

-సునీల్ కుమార్ (డిస్టిక్ మేనేజర్).



నారాయణపేట జిల్లా నారాయణ పేట జిల్లా, ఊట్కూరు మండలం 108 అంబులెన్స్ లో ఓ మహిళ శిశువుకు జన్మించిన ఘట న బుధవారం ఉట్కూరు మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పులి మామిడి గ్రామాని కి చెందిన "కుర్మక్క'పురిటి నొప్పుల తో బాధ పడుతుండగా..కుటుంబసభ్యులు..108 అంబులెన్స్ సిబ్బంది కి ఫోన్ చేశారు. దీంతో తక్షణమే మక్తల్ 1 08 అంబులెన్స్ సంఘటన స్థలాని కి చేరుకొని, ఆసుపత్రి కి తరలిస్తు న్న క్రమంలో,పెద్దజట్రం గ్రామం మా ర్గ మధ్య లో టెక్నీషియన్ లక్ష్మణ్ "ఈ ఆర్ సి పి "డాక్టర్ శివ సూచన లతో అంబులెన్స్ లోనే ప్రసవం చేసినారు, గర్భిణీ స్త్రీ కి ఆడ శిశువు కు జన్మ నిచ్చింది,అనంతరం నవ జాత శిశువుకు తగు పరిచర్యలు చేస్తూ,ఆక్సిజన్ అందిస్తూ తర్వా త వారిని దగ్గర్లో ఉన్ననారాయణ పేట జిల్లా ఆసుపత్రికి తరలించామని108 అంబులెన్స్ సిబ్బంది తె లిపారు.అక్కడ వైద్యులు పరిశీలిం చిన తర్వాత తల్లి బిడ్డ క్షేమమని తెలిపారు.అత్యవసరసమయంలో ఆపద్బాంధవులు చాకచాక్యం గా, సమయస్ఫూర్తి తో వ్యవహరించి తల్లిబిడ్డల ప్రాణాలను కాపాడిన వారిలో108 అంబులెన్స్ సిబ్బంది, పైలెట్ శివశంకర్,టెక్నీషియన్ లక్ష్మ ణ్ ను బాధిత కుటుంబ సభ్యులు, ఆస్పత్రి వైద్యులుఅభినందించారు.

## పేట లో పశువుల సంత పునః ప్రా రంభం.



నారాయణపేట జిల్లా ప్రతినిధి,జూ లై1)నారాయణ పేట జిల్లా కేంద్రంలో ని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప శువుల సంత బుధవారం పునఃప్రా రంభం అయింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ముఖ్య అతిథి గా హాజరయ్యారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి, పుర చైర్ ప ర్సన్ కొండా శ్వేతా సత్యయాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజులతో కలిసి మార్కెట్ యార్డులో పశువుల సం తను ప్రారంభించారు. అనంతరం మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ పాలక వర్గ సభ్యుల తో కలెక్టర్ సమావేశం అయ్యారు. పా లకవర్గం,అధికారులు ఈనామ్ ను సమర్ధ వంతంగా అమలు చేయాల ని ఈ సందర్భంగా కలెక్టర్ సూచిం చారు.ఈ కార్యక్రమంలో డీఎంవో బాలా మణి, మార్కెట్ కార్యదర్శి భారతి,సూపర్ వైజర్ లక్ష్మణ్,మా ర్కెట్ కమిటీ సభ్యులు, తదితరు లు పాల్గొన్నారు

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం





మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి జులై 1 ఎక్తల్ పట్టణంలో గల స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు



జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్లను ఘనంగా సన్మానించడం జరిగింది. వాసవి క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ.. వైద్యులు మన ప్రాణాలను కాపాడే దేవుళ్ళు. వారు సమాజానికి చేస్తున్న నిస్వార్థ సేవలను, త్యాగాలను గుర్తించి గౌరవించడానికి 'డాక్టర్స్ డే' (జాతీయ వైద్యుల దినోత్సవం) ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని,రోగుల పట్ల వైద్యులు చూపే కారుణ్యాన్ని, వారు పడే శ్రమను గుర్తించి వైద్యులకు సన్మానం చేయడం జరిగిందని, ప్రతి సంవత్సరం జూలై 1న డాక్టర్స్ డే ని చేసుకుంటామని, డాక్టర్లను గౌరవించడం మన బాధ్యత అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సుపరిండెంట్, డ్యూటీ డాక్టర్లు, వైద్యులు డాక్టర్ రాము, డాక్టర్ ప్రహ్లాద్, డాక్టర్ అశ్విని, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు బిలకంటి నరసయ్య, మనసాని రంజిత్, వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ, సెక్రటరీ కొత్త ఆంజనేయులు, కోశాధికారి తాళంపల్లి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు విద్యా వాలంటీర్లు నియమించాలని ఎంఈఓ కు ఏబీవీపీ వినతి



మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మఖ్తల్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున స్థానికంగా ఉన్న మండల విద్యా అధికారికు అమీరుద్దీన్ గారికి ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటీర్లను నియమించాలని ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ



చేయాలని ఏబీవీపీ నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్ మాట్లాడుతూ మఖ్తల్ మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులకు విద్యా వాలంటీర్ పోస్టులను తక్షణమే నియమించాలని ఎంఈఓ ని కోరారు.అలాగే మక్తల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పీఎం శ్రీ (బాలుర) , జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పాఠశాలలో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న డైనింగ్ హాల్, అదనపు తరగతి గదులను, మూత్రశాల లను, ప్రహరీ గోడలను నిర్మించి విద్యార్థులకు మంచి మౌలిక వసతులను కల్పించాలని వారిని డిమాండ్ చేశారు..బీసీ కాలనీ లో మరియు బాబు జగ్జీవన్ రావ్ కాలనీలో ఉన్న మండల పరిషత్ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన నూతన భవనం నిర్మించాలని అలాగే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని వారిని కోరారు. అలాగే మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారంగా పురుగులు,రాలు లేని నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వారికి విజ్ఞప్తి చేశారు..ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని ఆ దిశగా తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని వారిపై ఒత్తిడి తీసుకొచ్చారు అన్ని సమస్యలను విన్న ఎంఈఓ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ఆనంద్ కార్తీక్ శివ అనిల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం



మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి జులై 1 జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ మణికంఠ గౌడ్ ను ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, ఉపాధ్యక్షుడు జి. శివకుమార్ ఈనెల 1 న ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి ప్రముఖ వైద్యుడు డాక్టర్ భిధాన్ చంద్రరాయ్ జయంతి జులై 1న, భారతదేశమంతట ఘనంగా వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటారని, మన భారత ప్రభుత్వం 1991 జులై 1 నుండి జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకోవడానికి నిర్ణయించిందని, ప్రజల ఆరోగ్యాలను కాపాడే వైద్యుడు దేవునితో సమానమని, కనిపించని ఆ దేవుడు ఊపిరి పోస్తాడని, కనిపించే ఈ దేవుడు మనకు పునర్జన్మను ప్రసాదిస్తాడని, మానవసేవకే అంకితమైన వైద్యులను మనం గౌరవించాలని, రోగులకు వైద్యుడు ఇచ్చే భరోసా రోగిలో బతకాలనే ఆశను రేకెత్తిస్తుందని, వైద్యులు మనకు ఆరోగ్య భాగ్యాన్ని అందించే పెన్నిధిలు, ఆత్మీయ నేస్తాలైన అపర దైవ స్వరూపాలు డాక్టర్స్. అంటే ధైర్యము, దైవము, ఆయువు, సైన్యము, సృష్టికి ప్రతి సృష్టి డాక్టర్స్ అని, రోగులకు ప్రాణం పోసే వైద్యులందరికీ బి. గోపాలం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైకిలింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, జి. శివకుమార్, చంద్రాములు, రోగులకు సేవ చేసే నర్సులు జి. కవిత, లలిత, సంధ్య, రాధిక, సమరీన్ పాల్గొన్నారు.

## కోరిన సమాచారాన్ని వాట్సాప్ లో పంపిన పెద్దపల్లి జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి కార్యాలయం అటెండర్ రవితేజ

– పెద్దపల్లి జిల్లాలో స.హ.చట్టాన్ని అపహాస్యం చేస్తున్న పెద్దపల్లి జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఠాకూర్ రఘువీర్ సింగ్ మల్లిఖార్జున్ అధికారులపై కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకోరు ?



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో , జూలై 01 పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ 8 ఏప్రిల్ 2026 రోజున ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువగా డబ్బులు తీసుకుంటున్నారని ఒక షాప్ పై తాను ఫిర్యాదు చేశారు .అట్టి ఫిర్యాదు పై ఎలాంటి విచారణ చర్యలు తీసుకున్నారని తేదీ 20 మే 2026 రోజున ఆర్టిఐ దరఖాస్తు చేశారు. 30 రోజులు గడిచిన జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి కార్యాలయం నుండి ఎలాంటి సమాచారం లేఖ రాలేదని పెద్దపల్లి జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఠాకూర్ రఘువీర్ సింగ్ , మల్లిఖార్జున్ అధికారులు ఆర్టిఐ దరఖాస్తు పై పూర్తిగా నిర్లక్ష్యం వహించారని తేదీ : 29 జూన్ 2026 రోజున సమాచార హక్కు చట్టం దరఖాస్తు పై స్పందించని పెద్దపల్లి జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఠాకూర్ రఘువీర్ సింగ్ మల్లిఖార్జున్ అనే వార్తా కథనం ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ పత్రికలో రావడంతో తేదీ : 01 జూలై 2026 రోజున జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి కార్యాలయం లో పనిచేసే అటెండర్ రవితేజ ఫోన్ నెంబర్ 9963776582 ద్వారా బొబ్బిలి సత్యనారాయణ ఫోన్ కు వాట్సాప్ లో సమాచారం లేఖ పంపించారు. ఈ సందర్భంగా బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 పై పెద్దపల్లి జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఠాకూర్ రఘువీర సింగ్ , మల్లిఖార్జున్ అధికారులకు అటెండర్ రవితేజకు అవగాహన లేదా అధికార ఉత్తర ప్రత్యుత్తరాల గురించి తెలియదా ? ఒక జిల్లా ఉన్నతాధికారి ఇలా చేయవచ్చా? ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా ఆర్టిఐ దరఖాస్తు చేస్తే రిజిస్టర్ పోస్టు ద్వారా సమాచారం పంపిస్తారు ఇలా వాట్సాప్ ద్వారా మెసేజ్ ఎవరు చేయరు. పెద్దపల్లి జిల్లాలోని ప్రజలందరూ వాట్సాప్ ద్వారా పెద్దపల్లి జిల్లా లీగల్ మెట్రాలాజీ అధికారి ఠాకూర్ రఘువీర సింగ్ ఫోన్ నెంబర్ కు , మల్లిఖార్జున్ కు , అటెండర్ రవితేజ కు మెసేజ్ చేస్తే విచారణ చేస్తారా? అంటూ అసహనాన్ని వ్యక్తం చేశారు. ఇకనైనా స.హ.చట్టం దరఖాస్తులపై జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి కార్యాలయంలో రిజిస్టర్ ఇన్వర్డ్ అవుట్వార్డ్ ఏర్పాటు చేసి నిర్ణీత సమయంలో సమాచారం ఇవ్వాలని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి నారా లోకేష్ కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గంప్రతినిధి బి గోవిందు జులై 1కేంద్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేనిఅనంతపురంలోని ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవం కోసం విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్,మంత్రివర్యులు నారా లోకేష్ ని హెలిపాడ్ వద్ద స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలసి ఘన స్వాగతం పలికిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.అనంతరం మంత్రి నారా లోకేష్ తో కలసి మాట్లాడి కేంద్రీయ విశ్వ విద్యాలయం మొదటి స్నాతకోత్సవంలో పాల్గొనడం జరిగింది.

## కేశకండన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ధర్మతేజ, టీడీపీ నాయకులు



కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు జులై 1అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం అండేపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు శేఖరప్ప ఆహ్వానం మేరకు వారి మనవడు యస్విత్ శేఖర్ కేశకండన వేడుకల్లో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ,మండల టీడీపీ నాయకులు.

## యర్రగొండపాలెంలో నియోజకవర్గ పాస్టర్ల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహణ



మార్కాపురం జిల్లా స్టాఫర్ ఉప్పలపాటి రమేష్ జూలై యర్రగొండపాలెం పట్టణంలోని తిరుమలగిరి కాలనీలోఉన్న కల్వరి అగాపే ట్రైబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి బుధవారం నియోజకవర్గ పాస్టర్ల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ అధ్యక్షులు గోసుపాతుల ఇజ్రాయిల్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఇవాంజెలిస్ట్ దర్శనం పెద్దబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇవాంజెలిస్ట్ దర్శనం పెద్దబాబు మాట్లాడుతూ, దేవుని వాక్యాన్ని ప్రజలకు చేర్చడంతో పాటు ప్రేమ, సేవాభావం, ఐక్యతతో సమాజ అభివృద్ధికి ప్రతి పాస్టర్ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాస్టర్లు ఆధ్యాత్మిక నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసి, సమాజంలో నైతిక విలువలను పెంపొందించే దిశగా సేవ చేయాలని సూచించారు.అధ్యక్షులు గోసుపాతుల ఇజ్రాయిల్ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని పాస్టర్లందరూ ఐకమత్యంతో పనిచేస్తూ సంఘాల అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రజల శ్రేయస్సు, రాష్ట్రాభివృద్ధి, దేశ శాంతి కోసం ప్రార్థించారు.



ఈ సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్ల అధ్యక్షులు చేదురి లక్ష్మయ్య నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పాస్టర్లు, క్రైస్తవ సంఘ నాయకులు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఈనెల 14వ తారీఖున కల్వరి అగాపే చర్చి నందు జరగబోయే అభిషేక అమావాస్య ఉపవాస ఆరాధనకు భక్తులందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## యర్రగొండపాలెం మండల ఇన్‌చార్జి తహసీల్దారుగా ఉప్పలపాటి విజయభాస్కర్ బాధ్యతల స్వీకరణ




మార్కాపురం జిల్లా స్టాఫర్ ఉప్పలపాటి రమేష్ జూలై 1(యర్రగొండపాలెం మండల నూతన ఇన్‌చార్జి తహసీల్దారుగా ఉప్పలపాటి విజయభాస్కర్ నేడు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఉప్పలపాటి విజయభాస్కర్ మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానన్నారు. మండలంలోని ప్రజల రెవెన్యూ సంబంధిత సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు మరియు ప్రజల సహకారంతో ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నరేష్ కుమార్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీ తలారి రంగయ్య

కళ్యాణదుర్గంపతినిధి బి గోవిందు జులై 1:హంపిలోని విజయశ్రీ రిసార్ట్స్ లో వైభవంగా జరిగిన అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి కుమారుడి వివాహ మహోత్సవానికి మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వివాహ శుభకార్యంలో



కళ్యాణదుర్గం నియోజకవర్గ అబ్జర్వర్ మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, జిల్లా కార్యదర్శి ఎర్రంపల్లి కృష్ణమూర్తి, బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం రూరల్, శెట్టూరు మండలాల కన్వీనర్లు పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, గోళ్ళ సూరి, ఎం.ఎస్ హనుమంతరాయుడు బ్రహ్మసముద్రం వైసీపీ నాయకులు గుడిపల్లి జనార్ధన్, రాము తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## బిజెపి బి ఎల్ ఏ 2 జాబితాలు రెవెన్యూ కార్యాలయంలో అందజేసిన నాయకులు..

ఏలూరు జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడు సింహాద్రి కళ్యాణ్ పృథ్వి రాజ్

పోలవరం జులై 1 )పోలవరం అసెంబ్లీ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ బ్లాక్ లెవల్ ఏజెంట్ 2( బి ఎల్ ఏ 2)జాబితాలు పూర్తిచేసి బుధవారం పోలవరం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు అందజేయడం జరిగిందని ఏలూరు జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడు సింహాద్రి కళ్యాణ్ పృథ్వి రాజ్ తెలిపారు.పోలవరం అసెంబ్లీ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ తరుపున మొత్తం 220 మంది బి ఎల్ ఏ అభ్యర్థుల పేర్లను





పొందుపరచడం జరిగిందన్నారు. ఓటరు నమోదు, సవరణ సమయంలో బి ఎల్ ఏ లుబూత్ లెవల్ ఆఫీసర్లు తో కలిసి పనిచేస్తూ ఓటరు జాబితాను పారదర్శకంగా ఉంచడానికి సహాయపడతారన్నారు.ఈ కార్యక్రమంలో బి ఎల్ ఏ 1 చిటికిన రమేష్ , ఏలూరు జిల్లా జనరల్ సెక్రటరీ పోలవరం అసెంబ్లీ ఇంచార్జ్ వీరవరపు శ్రీనివాస్ , ఏలూరు జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడు పోలవరం మండల ఎస్ ఐ ఆర్ కన్వీనర్, పోలవరం అసెంబ్లీ కో – కాన్వీనర్ సింహాద్రి కళ్యాణ్ పృథ్వి రాజ్ పాల్గొని రెవెన్యూ అధికారులకు బిజెపి బ్లాక్ లెవల్ ఏజెంట్ 2 జాబితాలను అందజేశారు..

## నరేష్ కుమార్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్న ఉమామహేశ్వర నాయుడు...



కళ్యాణదుర్గం న్యూస్ ప్రతినిధి బి గోవిందు జులై 1కర్ణాటక రాష్ట్రం హంపిలోని విజయశ్రీ రిసార్ట్స్ లో వైభవంగా జరిగిన అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి కుమారుడి వివాహ మహోత్సవానికి కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు మరియు పలువురు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి తలారి సత్తి, పైడిపాటి రాము తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నిర్మాణ సారథుల కోసం దరఖాస్తులు అందజేసిన తెలగంశెట్టి రాంప్రసాద్,సిగిలి సీత..




పోలవరం జులై 1ఏలూరు పార్లమెంట్ జనసేన పార్టీ అబ్జర్వర్ మరియు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ,కమిటి సభ్యులు ఆధ్వర్యంలో బుధవారం ఏలూరు జనసేన పార్టీ కార్యాలయం ఎదురుగా కోప్ప వెలమ కళ్యాణ మండపంలో జనసేన పార్టీ నిర్మాణ సారథుల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం మండలం నుండి జనసేన పార్టీ పోలవరం మండల ఉపాధ్యక్షులు తెలగంశెట్టి రాంప్రసాద్, జనసేన మహిళా నాయకురాలు సిగిలి సీత పాల్గొని జనసేన పార్టీ నిర్మాణ సారథుల దరఖాస్తులను బత్తుల బల రామకృష్ణ కు అందజేశారు.ఈ దరఖాస్తులు స్వీకరణ ఉద్యమ సభ్యత్వం 2026 సంవత్సరం సభ్యత్వం లైవ్ లో ఉండే వారి దరఖాస్తుల మాత్రమే స్వీకరించబడతాయని జనసేన పార్టీ అబ్జర్వర్ బత్తుల బల రామకృష్ణ సూచించారు..జనసేన పార్టీ అధిష్టానం పార్టీ నిర్మాణ సారథుల కమిటీ నియామకానికి దరఖాస్తులు కోరడంతో ఏలూరు పార్లమెంట్ పరిధి లోని జన సైనికులుక్యూ కడుతున్నారు.

## అమరావతి,మావిగన్‌ల పేరుతో రాయలసీమకు ద్రోహం

**రాబోయే ఎన్నికల్లో ముక్కోణపు పోరు తప్పదు**

**'రాయలసీమ యునైటెడ్ ఫోర్స్' రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి**



తాడిపత్రి,జూలై 01 : గ్రేటర్ రాయలసీమ ప్రాంతంలో ఉన్న మేధావులు,ప్రజలు బాగా ఆలోచన చేసి,ఒక సమిష్టి నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.రాయలసీమ హక్కుల సాధన కోసం,ప్రత్యేక గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాజకీయ పార్టీలు రాయలసీమ ప్రాంతాన్ని నిరంతరం వంచిస్తూనే ఉన్నాయని మండిపడ్డారు."అనుభవజ్ఞుడైన నాయకుడని భావించి 2014లో తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇస్తే,వారు సీమకు తీవ్ర ద్రోహం చేశారు.ఆ తర్వాత 2019, 2024 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మా పూర్తి మద్దతు ప్రకటిస్తే,ఇప్పుడు వారు కూడా రాయలసీమకు అన్యాయం చేస్తూ మావిగన్ ప్రాంతాన్నే మా రాజధాని అంటూ మాట్లాడుతున్నారు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అమరావతి,మావిగన్ ప్రాంతాల పట్ల చూపుతున్న శ్రద్ధను రాయలసీమపై చూపడం లేదని,అందుకే 'అమరావతి ౦ మావిగన్ వర్సెస్ గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం'అనే పోరాటం అనివార్యమైందని నాగార్జున రెడ్డి పేర్కొన్నారు.పాలకులు రాయలసీమ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని,రాబోయే ఎన్నికల్లో దీనికి మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా ముక్కోణపు పోటీ(ముక్కోణపు పోరు) ఉంటుందని ఆయన జోస్యం చెప్పారు.రాయలసీమ ఆత్మగౌరవాన్ని,హక్కులను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కదలిరావాలని పిలుపునిస్తూ,"జై రాయలసీమ..జై జై మన రాయలసీమ..జై గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం" అనే నినాదంతో సీమ ప్రజలను చైతన్యపరుస్తామని తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి ఈ ప్రకటనలో స్పష్టం చేశారు.

## అనంతపురంలో 'ఎన్టీఆర్ భరోసా'
## ఎన్షన్ల పంపిణీ: లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి
## అందజేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే ప్రసాద్



అనంతపురం రూరల్ ,జూన్ 01: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అనంతపురం లోక్‌సభ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. బుధవారం అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీ (నలపరెడ్డి కాలనీ)లో 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్‌తో కలిసి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ స్వయంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్ నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రతి నెలా ఒకటో తేదీనే అర్హులైన వృద్ధులు, వితంతువులు,



దివ్యాంగుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్ అందించే ఈ అద్భుతమైన పథకం లక్షలాది కుటుంబాల్లో ఆర్థిక భరోసాతో పాటు కొత్త వెలుగులు నింపుతోందని అన్నారు. పేద ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, ఒకవైపు అభివృద్ధిని, మరోవైపు సంక్షేమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమానంగా ముందుకు తీసుకెళు _న్నారని కొనియాడారు.

### పారదర్శక పాలనే లక్ష్యం:

స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, ఎక్కడా అవినీతికి తావులేకుండా అత్యంత పారదర్శకంగా ఈ పథకాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ముఖాల్లో చూసే చిరునవ్వే ఈ ప్రభుత్వానికి అసలైన గుర్తింపు అని, ప్రతి అర్హుడికీ సంక్షేమ ఫలాలు అందేలా నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. పెన్షన్లు అందుకున్న వృద్ధులు, లబ్ధిదారులు ఒకటో తేదీనే తమ చేతికి నగదు అందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు మరియు వార్డు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోపవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



కొయ్యూరు్.అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం చిట్టెంపాడు పంచాయతీ పరిధిలోని గోపవరం గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం సిబ్బంది అర్హులైన లబ్ధిదారులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్ నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో చిట్టెంపాడు పంచాయతీ తెలుగు దేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కూడా సత్తిబాబు, టీడీపీ సీనియర్ నాయకుడు గుమ్మ కొండలరావు పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికీ చేరేలా అధికారులు కృషి చేయాలని వారు సూచించారు.పెన్షన్ అందుకున్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేసిన
## నియోజవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పిల్లి నాగరాజు..



పోలవరం జులై 1 పోలవరం మండలం కమ్మరగూడెం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పోలవరం నియోజవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పిల్లి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితర లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్ నగదును అందజేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ, ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుకునేలా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వంలో పింఛన్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నిర్మాణ సారథుల కోసం
## దరఖాస్తులు అందజేసిన తెలగంశెట్టి రాంప్రసాద్,

సిగిలి సీత..



పోలవరం జులై 1)ఏలూరు పార్టమెంట్ జనసేన పార్టీ అబ్జర్వర్ మరియు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ,కమిటి సభ్యులు ఆధ్వర్యంలో బుధవారం ఏలూరు జనసేన పార్టీ కార్యాలయం ఎదురుగా కోప్ప వెలమ కళ్యాణ మండపంలో జనసేన పార్టీ నిర్మాణ సారథుల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం మండలం నుండి జనసేన పార్టీ పోలవరం మండల ఉపాధ్యక్షులు తెలగంశెట్టి రాంప్రసాద్, జనసేన మహిళా నాయకురాలు సిగిలి సీత పాల్గొని జనసేన పార్టీ నిర్మాణ సారథుల దరఖాస్తులను బత్తుల బల రామకృష్ణ కు అందజేశారు.ఈ దరఖాస్తులు స్వీకరణ ఉద్యమ సభ్యత్వం 2026 సంవత్సరం సభ్యత్వం లైవ్ లో ఉండే వారి దరఖాస్తుల మాత్రమే స్వీకరించబడతాయని జనసేన పార్టీ అబ్జర్వర్ బత్తుల బల రామకృష్ణ సూచించారు..జనసేన పార్టీ అధిష్టానం పార్టీ నిర్మాణ సారథుల కమిటీ నియామకానికి దరఖాస్తులు కోరడంతో ఏలూరు పార్లమెంట్ పరిధి లోని జన సైనికులుక్యూ కడుతున్నారు.

## అమరావతి,మావిగన్‌ల పేరుతో రాయలసీమకు ద్రోహం

**రాబోయే ఎన్నికల్లో ముక్కోణపు పోరు తప్పదు**

**'రాయలసీమ యునైటెడ్ ఫోర్స్' రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి**



తాడిపత్రి,: గ్రేటర్ రాయలసీమ ప్రాంతంలో ఉన్న మేధావులు,ప్రజలు బాగా ఆలోచన చేసి,ఒక సమిష్టి నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.రాయలసీమ హక్కుల సాధన కోసం,ప్రత్యేక గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాజకీయ పార్టీలు రాయలసీమ ప్రాంతాన్ని నిరంతరం వంచిస్తూనే ఉన్నాయని మండిపడ్డారు."అనుభవజ్ఞుడైన నాయకుడని భావించి 2014లో తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇస్తే,వారు సీమకు తీవ్ర ద్రోహం చేశారు.ఆ తర్వాత 2019, 2024 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మా పూర్తి మద్దతు ప్రకటిస్తే,ఇప్పుడు వారు కూడా రాయలసీమకు అన్యాయం చేస్తూ మావిగన్ ప్రాంతాన్నే మా రాజధాని అంటూ మాట్లాడుతున్నారు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అమరావతి,మావిగన్ ప్రాంతాల పట్ల చూపుతున్న శ్రద్ధను రాయలసీమపై చూపడం లేదని,అందుకే 'అమరావతి ౦ మావిగన్ వర్సెస్ గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం'అనే పోరాటం అనివార్యమైందని నాగార్జున రెడ్డి పేర్కొన్నారు.పాలకులు రాయలసీమ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని,రాబోయే ఎన్నికల్లో దీనికి మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా ముక్కోణపు పోటీ(ముక్కోణపు పోరు) ఉంటుందని ఆయన జోస్యం చెప్పారు.రాయలసీమ ఆత్మగౌరవాన్ని,హక్కులను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కదలిరావాలని పిలుపునిస్తూ,"జై రాయలసీమ..జై జై మన రాయలసీమ..జై గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం" అనే నినాదంతో సీమ ప్రజలను చైతన్యపరుస్తామని తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి ఈ ప్రకటనలో స్పష్టం చేశారు.

## ఘనంగా లోకుల గాంధీ 51వ జయంతి వేడుకలు
## విద్యార్థులకు పుస్తకాలు, రోగులకు పాలు--రొట్టెల పంపిణీ

కొయ్యూరు స్వర్గీయ లోకుల గాంధీ 51వ జయంతి వేడుకలు కొయ్యూరు మండల వ్యాప్తంగా ఘనంగా



నిర్వహించారు. శరభన్నపాలెంలోని గాంధీ స్మారక మందిరంలో కుటుంబ సభ్యులు, అభిమానులు నివాళులర్పించారు. అనంతరం గాంధీ సోదరుడు లోకుల కిరణ్ నివాసంలో బీజేపీ నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా శరభన్నపాలెం ఎంపీ ఎలిమెంటరీ పాఠశాల, కొత్తపాడి, రత్నంపేట గ్రామాల్లో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, రొట్టెల ప్యాకెట్లు అందజేశారు. పాకలపాడు గురుదేవుల ఆశ్రమంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.వక్తలు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం నుంచి తొలి ఐఐటీ విద్యార్థిగా లోకుల గాంధీ గుర్తింపు పొందారని, ప్రజా సమస్యల పరిష్కారం, బీజేపీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. గాంధీ ఆశయాలను కొనసాగించాలని, విద్యార్థులు ఆయన స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బీజేపీ మండల ఇంచార్జ్ పండ ఈశ్వరరావు, మండల అధ్యక్షుడు శివకుమార్, జిల్లా నాయకులు, గాంధీ కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన మోర్చా జిల్లా నేత అరిమెల రాజు జన్మదినాన్ని కూడా పురస్కరించుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## పోషణ అభియన్ లో పాల్గొన్న అధికారులు
## అంగనవాడి పిల్లలతో కలిసి భోజనం




అమరాపురం జూలై 1 మండల పరిధిలోని తమ్మడేపల్లి గ్రామంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో పోషన్ అభియాన్ సామాజిక వేడుక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అమరాపురం మండలం ప్రత్యేక అధికారిగా సయ్యద్ అప్పెజుల్ల ఎంపీడీవో రామారావు పంచాయతీ కార్యదర్శి యోగానంద పాల్గొన్నారు. అంగన్వాడి సెంటర్లలో సూపర్వైజర్ సనక్క అంగన్వాడీ కార్యకర్తలు గర్భవతులు శిశువులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శిశు పోషణ, పౌష్టిక ఆహారం, పిల్లల ఎదుగుదల గురించి అంగన్వాడీ కార్యకర్తలకు ప్రత్యేకంగా వివరించారు. పిల్లలకు వచ్చినటువంటి సరుకులు బాలింతలకు సక్రమంగా అందించాలని ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలను ప్రత్యేక అధికారి ఆదేశించారు. అలాగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందిని పెన్షన్ల తనకిని సందర్శించి ప్రతి ఇంటింటికి వెళ్లి పెన్షన్ నగదును అందించాలని సచివాలయ సిబ్బందిని ప్రత్యేక అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు అంగన్వాడీ ఆయాలు బాలింతలు చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## నేడే వికాసిత్ భారత్ గ్రామీణ కార్యక్రమం ప్రారంభం



అమరాపురంజులై 1 మండల కేంద్రంలోని అన్ని గ్రామ పంచాయతీ సచివాలయ కార్యాలయంలో నేడు ఉదయం 11 గంటలకు రైతు సేవా కేంద్రాలలో (వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) వికసిత్ భారత్ గ్రామీణ కార్యక్రమాన్ని నేడు లాంచనాప్రాయంగా చిత్తూరు జిల్లాలోని ముక్కు వారి పల్లి గ్రామంలో నేడు కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఇతర మంత్రులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని ఎంపీడీవో రామారావు తెలియజేశారు ఈ కార్యక్రమం యొక్క ప్రారంభోత్సవాన్ని వీక్షించడానికి ప్రతి రైతు సేవా కేంద్రంలో లేక గ్రామ సచివాలయంలో ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రజలు, నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు ప్రత్యక్షంగా వీక్షించడానికి వీలుగా ప్రత్యక్ష ప్రసారాన్ని చేయాలి అని తమ పరిధిలో ఉండే ప్రజాప్రతినిధులకు ఉపాధి హామీ శ్రామికులకు మరియు ప్రజలకు ఈ కార్యక్రమం గురించి తెలియజేసి అందరూ బాగా స్వాములు కావడానికి ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేటట్లు ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో రామారావు మరియు సాంకేతిక సహాయకులకు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఈ కార్యక్రమాన్ని ఆయా పంచాయతీలలో లాంచనంగా ప్రారంభించి ఉపాధి హామీ శ్రామికులకు ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో రామారావు ఏపీ డి జ్యోతి సాంకేతిక సహాయకులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొనాలని వీడియో రామారావు కోరారు.

## అన్నదాన చేసిన వనురక్క సోమనాథ్ రెడ్డి



అమరాపురం జూలై 1 మండల పరిధిలోని బసవన పల్లి గ్రామంలో సుమారు 11 సంవత్సరాలు ఏఎన్ఎం గా విధులు నిర్వహించి బదలిపై కేశివరం, హలకూరు పంచాయతీల్లో ఏఎన్ఎం గా సుమారు మండల పరిధిలోని దాదాపు 18,19 సంవత్సరాలు వైద్య రంగంలో విధులు నిర్వహించారు. గత మూడు సంవత్సరం కిందట ఆరోగ్య నిమిత్తం మరణించిన తర్వాత ఆమె కుటుంబ సభ్యులు భర్త సెట్టూరు ఎంపీపీ సోమనాథ్ రెడ్డి కుమారుడు రాహుల్ సాయి వనురక్క 54వ జన్మదిన సందర్భంగా తులసీదామా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సేవ కార్యక్రమం చేయడం ఎంతో సంతోషంగా ఉంది అని తెలియజేశారు.

## పేదలకు అండ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ..
## చైర్మన్ డా గంటా త్రిమూర్తులు



భీమవరం జూలై 1 రిపోర్టర్ నాగేశ్వరరావు.భీమవరం ; రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పాలనకు పెద్దపీట వేస్తూ అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు చేరేలా పారదర్శక విధానాలను అమలు చేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతి నెలా అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, ఇతర బలహీన వర్గాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని రాష్ట్ర కృష్ణ బలిజ, పూసల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా గంటా త్రిమూర్తులు అన్నారు. భీమవరం పట్టణం 10,18వ వార్డుల్లో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేశారు. చైర్మన్ డా త్రిమూర్తులు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేసి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. 18వ వార్డులో ఇటీవల భర్తకు అందుతున్న వృద్ధాప్య పింఛన్, ఆయన మరణానంతరం ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్పౌస్ పింఛన్ రూపంలో భార్యకు మంజూరు కావడంతో ఆ మొదటి పింఛన్ ను చైర్మన్ డా త్రిమూర్తులు ఆమెకు అందజేశారు. లబ్ధిదారురాలిని పరామర్శించి ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా కట్టుబడి పని చేస్తోందని తెలిపారు. భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మీ మార్గ దర్శకత్వంలో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి ఇంటి ముంగిటకే పింఛన్లు అందించే విధానాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో యలమంచిలి శ్రీనివాసరావు, పడమట శ్రీను, కాపా అమర్ బాబు, కాపా దుర్గారావు విన్నకోట వినాయక్ బాబు, గోలగాని దుర్గారావు, గోలగాని రాంబాబు, మద్దుల సాయిరాం, సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో
## పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు.



భీమవరం జూలై 1 నాగేశ్వరరావు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలు నుంచి సవివరంగా తెలియబరుతున్న మరియు విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా లోకేష్ బాబు గారు తీసుకొస్తున్న విద్యా విధానాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరుతూ మరియు భారత ఎన్నికల కమిషన్ సర్ ప్రక్రియను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో దేవస్థానం డైరెక్టర్ కోళ్ల సీతారామయ్య ఎస్సీ సెల్ నాయకుడు గూడపాటి బాబురావు సచివాలయ సిబ్బంది ప్రభుత్వ అధికారులు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు

## రాజ్యసభ సభ్యునిగా ఖర్గే ప్రమాణ స్వీకారం



న్యూఢిల్లీ: కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కర్ణాటక నుండి రాజ్యసభకు తిరిగి ఎన్నికైన తర్వాత, సోమవారం నాడు ఎంపీగా ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ తన ఛాంబర్‌లో ఖర్గే చేత ప్రమాణం చేయించారు. చేతిలో రాజ్యాంగ ప్రతిని పట్టుకుని, హిందీ భాషలో ఖర్గే ఈ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మల్లికార్జున ఖర్గే సోషల్ మీడియా వేదికగా మోదీ ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు పంపారు. ప్రజల గొంతుకను, వారి ఆకాంక్షలను పార్లమెంట్‌లో పూర్తి చిత్తశుద్ధితో వినిపిస్తానని ఆయన అన్నారు. ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీస్తూ, జవాబుదారీతనంతో వ్యవహరించేలా ఒత్తిడి తీసుకురావడమే తన ప్రధాన బాధ్యతని ఖర్గే ప్రకటించారు. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా కొనసాగే అవకాశం లభించడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, వయనాడ్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా ప్రత్యేకంగా హాజరై ఖర్గేకు అభినందనలు తెలిపారు. వీరితో పాటు కేంద్ర మంత్రులు జె.పి. నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. ఖర్గేతో పాటు బీజేపీ నేత తరుణ్ చుగ్, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, మణిపూర్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన మరో ఆరుగురు కొత్త సభ్యులు కూడా ఈ రోజు రాజ్యసభ ఎంపీలుగా ప్రమాణం చేశారు.ద

## కరూర్ ఘటన.. విజయ్ కీలక నిర్ణయం



చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కరూర్ తొక్కిసలాట బాధితులను కలిసేందుకు ముఖ్యమంత్రి విజయ్ సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా విజయ్ ఓదార్పు యాత్ర చేపట్టనున్నారు. జూలై రెండో సీఎం విజయ్.. కరూర్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా బాధితులను కలిసి మాట్లాడనున్నారు. కాగా, ఇటీవల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కూడా విజయ్.. కరూర్ ఘటనను గుర్తు చేసుకున్నారు. కాగా, తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి విజయ్ ఇటీవల జరిగిన ప్రసంగంలో కరూర్ తొక్కిసలాట ఘటనను ప్రస్తావించారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇలాంటి విషాదాలు మళ్లీ జరగకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఘటన 2025 సెప్టెంబర్‌లో కరూర్‌లో జరిగిన టీవీకే సభ సందర్భంగా చోటుచేసుకుంది. నాడు సభ కోసం భారీ సంఖ్యలో ప్రజలు ఒక్కసారిగా వేదిక వైపు దూసుకెళ్లడంతో తొక్కిసలాట జరిగి 41 మంది మరణించగా, 80 మందికి పైగా గాయపడ్డారు. విచారణలో సభా నిర్వహణలో లోపాలు, జనసమూహ నియంత్రణలో వైఫల్యాలు ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ కేసు ప్రస్తుతం సీబీఐ దర్యాప్తులో ఉంది. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతుండగా, పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి విజయ్‌ను కూడా సీబీఐ విచారించింది. ఇటీవల అసెంబ్లీలో ఆయన ఈ విషాదాన్ని ప్రస్తావిస్తూ బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు కొనసాగుతాయని చెప్పారు.

## తిరుమలలో టీటీడీ నిర్లక్ష్యం.. భూమన సీరియస్




తిరుపతి: తిరుమలలో టీటీడీ, విజిలెన్స్ నిర్లక్ష్యంపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీలో నిర్లక్ష్యానికి చంద్రబాబు బాధ్యత వహించాలన్నారు. స్వామి వారి చిత్రపటాలు చెత్త కుప్పల్లో పడేస్తున్నారు. పవనానంద స్వామి.. మీ సనాతనం ఎలా ఉందో చూడండి అని మండిపడ్డారు. ఇవన్నీ చూసి పాలకులు సిగ్గుపడాలన్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తాజాగా తిరుమలలో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు పాలనలో టీటీడీని పరిరక్షిస్తున్నామంటూ గొప్పలు చెబుతూనే తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అబద్దాలు చెప్పే ముఖ్యమంత్రి పాలనలో అలిపిరి దగ్గర నుంచి కిలోమీటర్ పరిధిలో వెంకటేశ్వర స్వామి స్థలాల్లో పవిత్రంగా ఉండాల్సిన చోట టీటీడీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. కొన్ని వందల వేల స్వామి వారి ఫొటోలు అన్ని కూడా అత్యంత నిర్లక్ష్యంగా చెత్తకుప్పల్లో, మల మూత్రాల మధ్య పడేశారు. టీటీడీ వాళ్లు పడేశారు అని చెప్పడం లేదు.. విజిలెన్స్ వైఫల్యం చూపిస్తున్నాం. గత రెండేళ్ల పాలనలో టీటీడీ ప్రక్షాళన చేస్తున్నామని చెబుతున్నారు. కానీ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. చంద్రబాబుకు ఊడిగం చేసే వారు సిగ్గుతో తలదించుకోవాలి. స్వామి వారి చిత్రపటాలు మల మూత్రాల మధ్య, బీరు బాటిల్స్ మధ్య ఉన్నాయి. వీటిని శుభ్రం చేయాల్సిన బాధ్యత మీకు లేదా?. నిర్లక్ష్యంగా వదిలివేసి టీటీడీ చోద్యం చూస్తోంది. మీ పాలనలో ఎన్ని అపచారాలు జరుగుతున్నాయి అనేది కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నాం. దీనికి ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి. టీటీడీ పాలకులు, అధికారులు సిగ్గుపడాలి. సనాతన ధర్మం సాంప్రదాయం కాపాడతామన్న ఉపముఖ్యమంత్రి పవనానంద స్వామి.. మీ సనాతనం ఎలా ఏడ్చి చచ్చిందో ఓసారి వచ్చి చూడండి. ప్రక్షాళన చేస్తామన్నా పవనానంద స్వామి.. ఇదేనా ప్రక్షాళన, మీ పాలన అంతా అవినీతిమయమే' అంటూ మండిపడ్డారు.

## తిరుమలలో టీటీడీ నిర్లక్ష్యం.. భూమన సీరియస్

తిరుపతి: తిరుమలలో టీటీడీ, విజిలెన్స్ నిర్లక్ష్యంపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీలో నిర్లక్ష్యానికి చంద్రబాబు బాధ్యత వహించాలన్నారు. స్వామి వారి చిత్రపటాలు చెత్త కుప్పల్లో పడేస్తున్నారు. పవనానంద స్వామి.. మీ సనాతనం ఎలా ఉందో చూడండి అని మండిపడ్డారు. ఇవన్నీ చూసి పాలకులు సిగ్గుపడాలన్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తాజాగా తిరుమలలో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు పాలనలో టీటీడీని పరిరక్షిస్తున్నామంటూ గొప్పలు చెబుతూనే తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అబద్దాలు చెప్పే ముఖ్యమంత్రి పాలనలో అలిపిరి దగ్గర నుంచి కిలోమీటర్ పరిధిలో వెంకటేశ్వర స్వామి స్థలాల్లో పవిత్రంగా ఉండాల్సిన చోట టీటీడీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. కొన్ని వందల వేల స్వామి వారి ఫొటోలు అన్ని కూడా అత్యంత నిర్లక్ష్యంగా చెత్తకుప్పల్లో, మల మూత్రాల మధ్య పడేశారు. టీటీడీ వాళ్లు పడేశారు అని చెప్పడం లేదు.. విజిలెన్స్ వైఫల్యం చూపిస్తున్నాం. గత రెండేళ్ల పాలనలో టీటీడీ ప్రక్షాళన చేస్తున్నామని చెబుతున్నారు. కానీ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. చంద్రబాబుకు ఊడిగం చేసే వారు సిగ్గుతో తలదించుకోవాలి. స్వామి వారి చిత్రపటాలు మల మూత్రాల మధ్య, బీరు బాటిల్స్ మధ్య ఉన్నాయి. వీటిని శుభ్రం చేయాల్సిన బాధ్యత మీకు లేదా?. నిర్లక్ష్యంగా వదిలివేసి టీటీడీ చోద్యం చూస్తోంది. మీ పాలనలో ఎన్ని అపచారాలు జరుగుతున్నాయి అనేది కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నాం. దీనికి ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి. టీటీడీ పాలకులు, అధికారులు సిగ్గుపడాలి. సనాతన ధర్మం సాంప్రదాయం కాపాడతామన్న ఉపముఖ్యమంత్రి పవనానంద స్వామి.. మీ సనాతనం ఎలా ఏడ్చి చచ్చిందో ఓసారి వచ్చి చూడండి. ప్రక్షాళన చేస్తామన్నా పవనానంద స్వామి.. ఇదేనా ప్రక్షాళన, మీ పాలన అంతా అవినీతిమయమే' అంటూ మండిపడ్డారు. "

# ప్రజా భాగస్వామ్యంతోనే ప్రగతి

## 135వ 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ వ్యాఖ్య



న్యూఢిల్లీ: దేశ భద్రత, స్వావలంబన దిశగా భారత్ సరికొత్త మైలురాళ్లను చేరుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సముద్రాల నుంచి గగనతలం దాకా మన దేశం మరింత సురక్షితంగా, స్వయం సమృద్ధిగా మారుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం 'మన్ కీ బాత్' 135వ ఎపిసోడ్‌లో దేశ ప్రజలను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. రక్షణ రంగంలో విజయాలు, కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు, పర్యావరణ పరిరక్షణ, మూఢనమ్మకాల నిర్మూలన తదితర అంశాలను ప్రస్తావించారు. ప్రధానమంత్రి ఏం చెప్పారంటే..

రక్షణ, విమానయాన రంగాల్లో స్వదేశీ ముద్ర

"కోల్‌కతాలో జరిగిన నావికాదళ కార్యక్రమంలో ఐఎన్ఎస్ దుణగిరి, ఐఎన్ఎస్ సంశోధక్, ఐఎన్ఎస్ అగ్రయ్ యుద్ధనౌకలు భారత నౌకాదళంలో చేరాయి. వీటి డిజైన్ నుంచి తయారీ వరకు అంతా స్వదేశీ పరిజ్ఞానమే. విమానయాన రంగంలోనూ భారత్ మరో ఘనత సాధించింది. మొట్టమొదటి 'మేడ్ ఇన్ ఇండియా'సి--295 సైనిక రవాణా విమానం తొలి ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. ఇలాంటి 40 విమానాలు మన దేశంలోనే తయారవుతున్నాయి" అని అన్నారు.

సామాన్యులకు బీమా భద్రత

"బీమా పథకాలు సామాన్యుల జీవితాలకు భద్రత కల్పిస్తున్నాయి. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా బహదూర్‌పురాకు చెందిన పెత్కర్ కుటుంబం వివాహ వేడుక సందర్భంగా 3,500 మంది గ్రామస్థులకు రూ.లక్ష చొప్పున ప్రమాద బీమా సదుపాయం కల్పించడం హర్షణీయం. అందుకు వారిని అభినందిస్తున్నా. కేంద్ర ప్రభుత్వం సైతం కోట్లాది మందికి బీమా రక్షణ కల్పిస్తోంది. ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన కింద కేవలం రూ.20 వార్షిక ప్రీమియంతో రూ.2 లక్షల ప్రమాద బీమా లభిస్తోంది. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద ఏడాదికి రూ.436 ప్రీమియంతో రూ.2 లక్షల జీవిత బీమా అందుతోంది" అని అన్నారు.

మూఢ నమ్మకాలపై అస్సాం మహిళల పోరు

"మూఢ నమ్మకాలను సైన్స్, తర్కంతో పారదోలవచ్చని అస్సాం మహిళలు నిరూపించారు. పరిసరాలను శుభ్రపర్చి పర్యావరణానికి మేలు చేసే హర్గిలా అనే అరుదైన పక్షిని అపశకునంగా భావించి చెట్లను నరికివేస్తూ వాటిని తరిమేసేవారు. అయితే, జీవ శాస్త్రవేత్త పూర్ణిమా దేవి బర్మన్ చొరవతో అస్సాం మహిళలు 'హర్గిలా ఆర్మీ'గా ఏర్పడి ఆ పక్షులను సంరక్షిస్తున్నారు. హర్గిలా పక్షులు అపశకునం కాదని రుజువు చేస్తున్నారు. ఆ పక్షులు నేడు అస్సాం గ్రామాలకు గొప్ప గుర్తింపుగా మారాయి " అని అన్నారు.

మేఘాలయా వేర్ల వంతెనలు..

"మేఘాలయాలో దశాబ్దాల పాటు రబ్బరు చెట్ల వేర్లను పరస్పరం అనుసంధానించి సహజసిద్ధంగా నిర్మించిన వేర్ల వంతెనలు నిజంగా అద్భుతం. ఈ వంతెనల సంరక్షణకు 50 ఏళ్లుగా కృషి చేస్తున్న హాలీవార్‌కు ఈ ఏడాది పద్మ పురస్కారం లభించింది. మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లా బియోరాలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి 'ఎకో--బ్రిక్స్'గా మార్చి బహిరంగ ప్రదేశాలను సుందరంగా తీర్చిదిద్దడానికి స్థానిక మహిళలు కృషి చేస్తుండడం ఎంతైనా ప్రశంసనీయం" అని అన్నారు.

వోకల్ ఫర్ లోకల్ స్ఫూర్తిని చాటిచెప్పాలి

"గణేశ్ చతుర్థి ఉత్సవాలకు సంబంధించిన అంశంపై మాట్లాడాలని కోరుతూ చాలామంది నాకు లేఖలు రాశారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను పూజించడం మానుకోవాలి. పర్యావరణాన్ని కాపాడేందుకు దేశీయ మట్టితో చేసిన విగ్రహాలనే పూజించాలి. వోకల్ ఫర్ లోకల్ స్ఫూర్తిని చాటిచెప్పాలి"అని మోదీ పిలుపునిచ్చారు.

నా వినతిని ప్రజలు అర్థం చేసుకున్నారు

నా విజ్ఞప్తిని మన్నించినందుకు దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. పశ్చిమాసియా పరిస్థితుల దృష్ట్యా కొంతకాలం పాటు బంగారం కొనుగోలు చేయొద్దని, విదేశీ విహార యాత్రలు వాయిదా వేసుకోవాలని, చమురును ఆదా చేయడానికి కార్‌పూలింగ్ పద్ధతిని పాటించాలని కోరాను. ప్రజలు నా వినతిని అర్థం చేసుకున్నందుకు సంతోషంగా ఉంది.

# కార్పొరేషన్లు గెలవాలి.. కాంగ్రెస్‌ను దించాలి

## పార్టీ శ్రేణులకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్‌నబిన్ దిశానిర్దేశం

## యువతకు ఉద్యోగ కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

## బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ప్రజల ఆకాంక్షలను చిదిమేశాయని ధ్వజం



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్‌ను గద్దె దించడమే ధ్యేయంగా వచ్చే రెండున్నరేళ్లపాటు యావత్‌పార్టీ ముందుకు సాగాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్‌నబిన్ పిలుపునిచ్చారు. అధికార కాంగ్రెస్ అవినీతికి వ్యతిరేకంగా ఎంపీలు మొదలు అన్ని స్థాయిల వారు తమ పరిధులు, క్షేత్రాల్లో పోరాడి, ఎక్కడికక్కడ ప్రజల మద్దతును కూడగట్టాలన్నారు. ఆదివారం రాత్రి బీజేపీ కార్యాలయంలో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో ఆయన సమావేశమయ్యారు. రాబోయే రోజుల్లో జరగబోయే ప్రతీ ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని దిశానిర్దేశం చేశారు. పట్టణ ప్రాంతాల్లో పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించేలా జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్లు, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణలోని ప్రతి గడపకు తీసుకెళ్లి రాష్ట్రాభివృద్ధి, ప్రజల పురోగతి కోసం అందరినీ భాగస్వాములను చేయాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దీనిపై వెంటనే యువమోర్చా ఆధ్వర్యంలో రోడ్డెక్కి విద్యార్థి, యువత మద్దతును కూడగట్టే దిశలో కార్యాచరణను ప్రారంభిస్తుందని ప్రకటించారు.రాష్ట్ర ఏర్పాటుకు బీజేపీ పూర్తిస్థాయిలో సహకరిస్తే..తెలంగాణ ఏర్పడ్డాక గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ ప్రజల ఆకాంక్షలను పూర్తిగా చిదిమేశాయని మండిపడ్డారు. ప్రధానంగా నీటిపారుదల రంగంలో భారీ అవినీతికి తెరతీసి తెలంగాణలోని బీడుబారిన పొలాలకు సాగునీరు చేరకుండా అడ్డుకున్నాయని ధ్వజమెత్తారు. నెల రోజుల్లో వాతావరణం మారాలి: 'తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే ఏకైక లక్ష్యం. నెల రోజుల్లో ఆ వాతావరణం క్రియేట్ చేయాలి. ఎవరో వస్తారు కాదు. మీరు ఒక నేరేటివ్ క్రియేటివ్ చేయాలి. మీరు అది క్రియేట్ చేశాక అప్పుడు హైకమాండ్ నుంచి ఏం చేయాలో అది చేస్తాం. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడానికి పూర్తి స్కోప్ ఉంది. కులపిచ్చి బంద్ చేయండి..మీరు ఇలాగే ఉంటే పార్టీ ముందుకు పోదు. ఇకనైనా మారండి. పార్టీ ఫస్ట్..లీడర్ నెక్టస్. ఎవరు ఏం చేస్తున్నారో నాకు ఐడియా ఉంది. కష్టపడి పని చేయండి. ఐక్యంగా ముందుకు సాగాలి. నేను గతంలో తెలంగాణలో పర్యటించాను. నాకు కొంత ఐడియా ఉంది. ఇవాళ తేదీ గుర్తు పెట్టుకోండి. మళ్లీ అధికారంలోకి వచ్చాక ఇది గుర్తు చేసుకోవాలి' అని నితిన్‌నబిన్ చెప్పారు. ఆదివారం ఆయన పాల్గొన్న మూడు సమావేశాల్లోనూ దశాబ్దాలుగా తెలంగాణతో బీజేపీకున్న అనుబంధం, కార్యకర్తల త్యాగం, బలమైన కేడర్ తదితరాలను ప్రస్తావించారు. మధ్యాహ్నం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకొని, అక్కడి నుంచి ఊట్‌పల్లిలో రంగారెడ్డి రూరల్ జిల్లా కార్యాలయం, మరో 8 జిల్లాల ఆఫీస్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. సాయంత్రం 5 గంటలకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్ల పరిధిలోని పోలింగ్ బూత్‌ల అధ్యక్షులను ఉద్దేశించి ప్రసంగించారు. సోమవారం ఉదయం 10 గంటలకు ఘట్‌కేసర్‌లోని వీబీఐటీ క్యాంపస్‌లో 'స్టూడెంట్స్ అండ్ యూత్ కాన్‌క్లేవ్'లో యువత, విద్యార్థులతో సమావేశం అవుతారు. అక్కడి నుంచి భువనగిరి మీదుగా వరంగల్‌కు చేరుఒని, మధ్యాహ్నం 2 గంటలకు హనుమకొండలోని అశోక కన్వెన్షన్‌లో గిరిజన, ఆదివాసీ నాయకులతో, సాయంత్రం 4 గంటలకు వరంగల్‌లోని ఆర్ట్స్‌కాలేజీ గ్రౌండ్స్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆపై స్థాయి నాయకులతో భేటీ జరగనుంది. రాత్రికి హైదరాబాద్‌కు చేరుకుంటారు.

# ఒంటరిగా మారిన భారత్!




ప్రపంచంలో అమెరికా ప్రభావం క్రమంగా తగ్గుతున్నదనే భావన స్పష్టంగా కనిపిస్తున్నది. ఒకప్పుడు ఏకైక మహాశక్తిగా ఉన్న అమెరికా, ఇపుడు చైనా వంటి దేశాల ఎదుగుదలతో పాటు బహుళధ్రువ ప్రపంచంలో సవాళ్లను ఎదుర్కొంటున్నది. దీర్ఘకాల యుద్ధాలు, వ్యూహపరమైన తప్పిదాలు, అంతర్గత రాజకీయ విభేదాలు అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీశాయి. మిత్రదేశాలు స్వతంత్ర విధానాల వైపు మొగ్గుచూపుతుండగా, అభివృద్ధి చెందుతున్న దేశాలు కొత్త భాగస్వామ్యాలను అన్వేషిస్తున్నాయి. అయితే అమెరికా కథ ముగిసిందని అపుడే చెప్పేయడం తొందరపాటు అవుతుంది. అయితే అగ్రరాజ్యం పతనావస్థకు చేరుకున్నది అని మాత్రం ఘంటాపథంగా చెప్పవచ్చు. ఇరాన్ యుద్ధంలో చావుతప్పి కన్ను లొట్టపోయి ఒప్పందాలకు దేబిరించడం అస్తిత్వ సమస్యగానే చూడాలి. ఈ నేపథ్యంలో విశ్వవేదికపై భారత్ పోషిస్తున్న పాత్ర ఏమిటనేది ప్రశార్థకం అవుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. ఇటీవలి కాలంలో, మరీ ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే పాలనలో విదేశాంగం నానాటికీ తీసికట్టు అవుతుండటం మనం చూస్తున్నాం. 'సూటూబూటు' విదేశీ పర్యటనలు క్రమం తప్పకుండా జరుగుతున్నప్పటికీ భారత్ ప్రభావ పరిధి ఆ నిష్పత్తిలో విస్తరించిందా? అనేది ప్రశ్న. తన వ్యక్తిగత స్థాయిని పెంచుకునే ఒక్క అవకాశాన్ని మోదీ వదులుకోవడం లేదు. అయితే ఈ అట్టహాసాలు, ఆడంబరాలు భారత్ దౌత్య ప్రాబల్యాన్ని పెంచాయా? అంటే..లేదనే సమాధానమే వస్తుంది. విశ్వవేదికలపై భారత్ ఒంటరిగా మారుతున్నదని చెప్పడం అతిశయోక్తి కాకపోవచ్చు. దౌత్యం అంటే కేవలం సంబంధాలను కొనసాగించడం మాత్రమే కాదు, ప్రపంచ ఘటనలపై ప్రభావం చూపించడం కూడా. ఇరాన్ విషయమే తీసుకుంటే యుద్ధ విరమణ చర్చల్లో పాక్ మధ్యవర్తిగా నిలిచింది. సంతకాల్లో కూడా పాల్గొన్నది. కానీ 'మై ఫ్రెండ్ మోదీ' అని అమెరికా అధ్యక్షుడు పదే పదే చెప్పుకొనే మోదీ నాయకత్వంలోని భారత్ మాత్రం ఎక్కడా కనిపించలేదు. ఆ మాటకు వస్తే వినిపించలేదని కూడా చెప్పాలి. ఒకప్పుడు అలీనోద్యమానికి అధ్యక్షత వహించిన భారత్ ఇపుడు అంతర్జాతీయ నిర్ణయాల్లో అంటుకు లేకుండా పోవడం ఏమిటి? ఇక ప్రాంతీయ సంబంధాలు కూడా డోలాయమానంలోనే కొనసాగుతున్నాయి. ఇరుగుపొరుగు దేశాలన్నీ దాదాపుగా చైనా ప్రభావ పరిధిలోకి వెళ్లిపోయాయి. ప్రపంచ ఘటనల్లో క్రియాశీలంగా నిలువాలంటే విశ్వసనీయతను పెంపొందించుకోవాలి. దౌత్యానికి పదును పెట్టుకొని ప్రపంచ దేశాలతో సుహృద్భావాన్ని పెంపొందించుకోవాలి. ప్రస్తుతం విదేశాంగంలో వేస్తున్న తప్పటడుగులు భారత్ ప్రభావాన్ని తగ్గించే అవకాశం ఉన్నది. ఇరాన్ యుద్ధానికి ముందు ప్రధాని మోదీ హుటాహుటిన ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లడం, ప్రపంచ దేశాలు వెలివేసిన దేశాన్ని పొగిడి రావడం వంటివి ఈ సందర్భంగా ఉదహరించవచ్చు. ఆర్థిక దౌత్యంలో కూడా మరింత చురుకుదనం అవసరం అని చెప్పక తప్పదు. అతిపెద్ద మార్కెట్లలో ఒకటైన భారత్ వాణిజ్య ఒప్పందాల విషయంలో తరచూ తాత్సారం చేస్తున్నది. ప్రస్తుత ప్రపంచంలో దౌత్యానికి ప్రధాన ఆయుధాలుగా వాణిజ్యం, పెట్టుబడులు మారాయి. ఈ విషయంలో సాచివేత ధోరణి భారత్ వాణిజ్య అవకాశాలను తగ్గించే ప్రమాదం ఉన్నది. మరో ముఖ్యమైన అంశం అంతర్గత విధానాల ప్రభావం. దేశీయ విధానాలు, అంతర్జాతీయ ప్రకటనల మధ్య పొంతన లేకపోతుండటం వల్ల భారత్ పలుకుబడి తగ్గిపోతున్నది. అంతర్గత పరిణామాలు అంతర్జాతీయ అభిప్రాయాలను ప్రభావితం చేసే ఈ కాలంలో దీనిని నిర్లక్ష్యం చేయలేమనేది తెలిసిందే. సామర్థ్యానికి తగ్గ ఫలితాలు అందుకోలేకపోవడమే నేటి మన విదేశాంగ నీతిలో అసలు సమస్య. దౌత్య విధానంలో సున్నితమైన మార్పులు. ప్రాంతీయ సంబంధాలను బలోపేతం చేయడం, ఆర్థిక ఒప్పందాలను వేగవంతం చేయడం, అంతర్జాతీయ వేదికల్లో స్పష్టమైన వైఖరిని ప్రదర్శించడం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరం. స్పందనాత్మక దౌత్యం కంటే ముందస్తు ప్రణాళికతో దూసుకుపోయే దౌత్యమే దేశానికి ప్రపంచంలో సముచిత స్థానాన్ని సాధించి పెట్టగలదు.

## సీఎం విజయ్‌పై 'హార్స్ ట్రేడింగ్' ఆరోపణలు!



చెన్నై: తమిళనాడు సీఎం విజయ్‌కు షాక్ తగిలింది. తమ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలను రాజీనామా చేసేలా విజయ్, టీవీకే సెక్రటరీ వైకో ప్రలోభ పెడుతున్నారని డీఎంకే ఆర్గనైజింగ్ సెక్రటరీ గవర్నర్‌కు లేఖ రాశారు. తమ ఎమ్మెల్యేలకు డబ్బుల ఆశ చూపుతూ హార్స్ ట్రేడింగ్‌కు పాల్పడుతున్నారని లేఖలో ఆరోపించారు. వారిద్దరిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని లేఖలో పేర్కొన్నారు. ఎన్నికలు ముగిసి దాదాపు రెండు నెలలు గడిచిన తమిళనాడు రాజకీయాలు ఇంకా చల్లబడడం లేదు. తాజాగా డీఎంకే పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్.ఎస్ భారతి సీఎం విజయ్‌పై చర్యలు తీసుకోవాలంటూ ఆ రాష్ట్ర గవర్నర్‌కు లేఖ రాశారు. ఆ లేఖలో... డీఎంకే పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు టీఎం, రాజేంద్రన్, సెంథిల్ సెల్వన్ లను తమ ఎమ్మెల్యే సభ్యత్వానికి రాజీనామా చేయాల్సిందిగా తమిళనాడు సీఎం విజయ్ ఒత్తిడి చేస్తున్నారు. దీనికోసం హార్స్ ట్రేడింగ్ ఎమ్మెల్యేల బేరసారాలకు పాల్పడుతున్నారు. కనుక గవర్నర్ తక్షణమే చర్యలు తీసుకొని పూర్తి స్థాయి విచారణకు ఆదేశించాలి. వీరిద్దరు డీఎంకే గుర్తుపై గెలిచిన వ్యక్తులు కనుక తప్పనిసరిగా ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. అదే విధంగా డీఎంకే ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్.ఎస్. భారతి తమిళనాడు గవర్నర్‌తో పాటు అవినీతి నిరోధక శాఖ కు కూడా అధికారికంగా లేఖ రాశారు. అయితే ఇటీవల సీఎం విజయ్ తన మిత్రపక్షాలతో కలిసి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి VCK,IUML,MDMK పార్టీలను ఆహ్వానించారు. త్వరలోనే విజయ్ సెక్యులర్ ఫ్రంట్ అనే కొత్త కూటమిని ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. కాగా కొద్దిరోజుల క్రితం డీఎంకే అధినేత ఎం.కే స్టాలిన్ మాట్లాడుతూ తమిళనాడులో ఏ క్షణాన్నైన ఎన్నికలు రావచ్చు అన్నారు. దీంతో విజయ్ తన ప్రత్యర్థులకు చెక్ పెట్టి తన బలం పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నాడని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## మహంత్ నృత్య గోపాల్ దాస్‌కు తీవ్ర అస్వస్థత



అయోధ్య: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధ్యక్షుడు మహంత్ నృత్య గోపాల్ దాస్ అనారోగ్యంతో లక్నోలోని మేదాంత ఆస్పత్రిలో చేరారు. 86 ఏళ్ల వయసున్న మహంత్ నృత్య గోపాల్ దాస్ ఈ ఏడాది ఆస్పత్రిలో చేరడం ఇది రెండోసారి. గత జనవరిలో ఆయన అనారోగ్యానికి గురై 'మేదాంత'లోనే చికిత్స పొందారు. ఆ సమయంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా ఆయనను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహంత్ కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. 2022 ఏప్రిల్ 24న కూడా ఆయన యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్, కిడ్నీ ఇన్ఫెక్షన్, క్రానిక్ రీనల్ ఫెయిల్యూర్ వంటి సమస్యలతో మేదాంత ఆస్పత్రిలో చికిత్స పొందారు. అంతేకాకుండా గతంలో ఆయన కోవిడ్-19 బారిన పడి, వైద్యుల పర్యవేక్షణలో కోలుకుని అయోధ్యకు తిరిగి వచ్చారు. వయోభారం కారణంగా ఆయన నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో ఉంటున్నారు. మహంత్ నృత్య గోపాల్ దాస్ 1938 జూన్ 11న మథురలో జన్మించారు. అయోధ్యలోని అతిపెద్ద ఆలయమైన 'మణి రామ్ దాస్ కీ చావని'కి ఆయన పీఠాధిపతిగా ఉన్నారు. 1993లో విశ్వహిందూ పరిషత్ ఏర్పాటు చేసిన రామ్ జన్మభూమి న్యాస్ ట్రస్ట్‌కు ఆయన అధ్యక్షుడిగా వ్యవహరించారు. దశాబ్దాలుగా సాగిన రామ్ జన్మభూమి ఉద్యమంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. 2001లో ఆయనపై, ఆయన శిష్యులపై బాంబు దాడి జరగ్గా, స్వల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడ్డారు. ఆ తర్వాత 2003లో ఆయన రామ జన్మభూమి న్యాస్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఆయన శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు.

## రాఘవ్ చద్దాకు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురు



న్యూఢిల్లీ: రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా తన పర్సనాలిటీ రైట్స్ (వ్యక్తిత్వ హక్కులు) ఉల్లంఘన జరిగిందంటూ దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు మధ్యంతర ఉపశమనం కల్పించేందుకు నిరాకరించింది. తన పేరు, ఫోటోలను దుర్వినియోగం చేస్తూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులను తొలగించాలని కోరుతూ ఆయన కోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ కేసులో వ్యక్తిత్వ హక్కుల ఉల్లంఘన ఏమీ లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్ ధర్మాసనం.. ప్రాథమికంగా పరువు నష్టం కలిగించేలా ఉన్నట్లు గుర్తించిన ఐదు సోషల్ మీడియా పోస్టులను, పత్రాలను తక్షణమే తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. వీటి మినహా సామాజిక మాధ్యమాల్లో ఉన్న మిగిలిన కంటెంట్ ఏదీ పరువు నష్టం కలిగించేలా లేదని, అందువల్ల మిగతా పోస్టుల విషయంలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని కోర్టు స్పష్టం చేసింది. రాజకీయ నాయకులపై వచ్చే విమర్శలు, రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా వాక్ హక్కుల మధ్య ఖచ్చితమైన సమతుల్యతను పాటించాల్సిన అవసరం ఉందని కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. రాజకీయ క్షేత్రంలో తీసుకునే నిర్ణయాలపై వచ్చే విమర్శలను పర్సనాలిటీ రైట్స్ పరిధిలోకి తీసుకురాలేమని అభిప్రాయపడింది.ు

## 'పాక్'లో కూలిన ట్యూషన్ సెంటర్ పైకప్పు.. 14 మంది మృతి!



లాహోర్: పాకిస్తాన్‌లోని లాహోర్ నగరంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కాహ్లో జిల్లా పరిధిలోని ఈద్గా బస్తీ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఒక నివాస భవనం పైకప్పు కూలిపోయింది. అక్కడ ఒక ప్రైవేట్ ట్యూషన్ సెంటర్ నిర్వహిస్తున్నారు. ఈ ఘటనలో 14 మంది పాఠశాల విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన సమయంలో ఏడు నుండి 13 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు క్లాసులో ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే రంగంలోకి దిగిన సహాయక బృందాలు, స్థానికులు శిథిలాల నుండి 20 మందిని సురక్షితంగా బయటకు తీశారు. గాయపడిన వారిలో ఒక మహిళా ఉపాధ్యాయురాలితో పాటు మరో ఐదుగురు విద్యార్థులు ఉన్నారు. వీరిని చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. భవనంపై కార్మికులు పనులు చేస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగిందని, నాణ్యతా లోపమే దీనికి ప్రధాన కారణమని తెలుస్తోంది. ప్రమాదానికి సంబంధించి కాంట్రాక్టర్‌తో సహా ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ విషాద ఘటనపై పాకిస్తాన్ ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మరణించిన విద్యార్థుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, పంజాబ్ ముఖ్యమంత్రి మరియం నవాజ్ ఈ ప్రమాదానికి కారణమైన వారిని గుర్తించి, వారిపై కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పోలీసులను, జిల్లా అధికారులను ఆదేశించారు.

# నాటోతో అమెరికాకు తల్లాక్?




ద నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్.. క్లుప్తంగా నాటో.. ఇప్పుడు నాటో-అమెరికా మధ్య ఇడుపు కాయితం.. అదే విడాకులు జరగనున్నాయా? నాటో నుంచి అమెరికా పూర్తిగా వైదొలిగిపోతుందా? అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ (గ్రావవ నవస్త్రంవ్ష్త్ర) దీనిపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఒకవేళ సైనిక అత్యవసర పరిస్థితి లేదా యుద్ధం వస్తే.. నాటో కూటమికి ఎలాంటి సైనిక సహాయం పంపాలనే నియమాలను ఆయన మార్చేశారు. దీని సారాంశం ఏమిటంటే.. నాటో దేశాలకు ఇకపై అమెరికా మద్దతు చాలా చాలా తక్కువగా ఉంటుంది.

### నాటోకు ఈ సపోర్ట్ ఉండదు..

విమాన వాహక నౌకలు ఉండవు
క్యారియర్ యుద్ధ విమానాలు ఉండవు
ఖచ్చితమైన లక్ష్యాలను ఛేదించే ఆయుధాలు ఉండవు
లాజిస్టికల్ సరఫరా (రవాణా సదుపాయాలు) ఉండదు
శాటిలైట్ మద్దతు కూడా చాలా పరిమితంగా ఉంటుంది.

### చైనాతో యుద్ధానికి సిద్ధం??

అమెరికా అధికారిక ప్రకటన ప్రకారం.. చైనాతో ఏ క్షణంలోనైనా యుద్ధం రావచ్చనే ఉద్దేశంతో అమెరికా పనిచేయాలని హెగ్సెత్ భావిస్తున్నారు. అందుకే.. చైనాతో పోరాడటానికి అవసరమయ్యే ఏ సైనిక వనరులను కూడా ఇతర ప్రాంతాలకు తరలించకూడదని నిర్ణయించారు. ఇక అనధికారికంగా చూస్తే ఇరాన్ యుద్ధం తర్వాత, ఒకే సమయంలో ఒకటి కంటే ఎక్కువ యుద్ధాలు చేసే సామర్థ్యాన్ని అమెరికా కోల్పోయింది. అన్ని వనరులను కేవలం చైనా కోసమే కేటాయించాలని అమెరికా నిర్ణయించుకున్నప్పుడు, ఇక ప్రపంచంలో మరెక్కడా జోక్యం చేసుకోలేదు. ఇరాన్ యుద్ధాన్ని ట్రంప్ ప్రభుత్వం నడిపిన తీరు వల్ల, తూర్పు అర్ధగోళం నుంచి అమెరికా తన పట్టును కోల్పోతుందనేది నిర్వివాదాంశం..! రాజకీయంగా ట్రంప్ ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చేసింది. అదేంటంటే.. ఐరోపా ఇక తనను తాను కాపాడుకోవాలే తప్ప.. అమెరికా సాయం ఉండదు.

### భవిష్యత్ ఏమిటి?

అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంతో.. నాటో కూటమి పేపర్‌పై మాత్రమే మిగిలి ఉంటుంది. యుద్ధం ప్రారంభం కావడానికి ముందే అమెరికా చేతులెత్తేస్తే, ఐరోపా దేశాల వద్ద లేని ప్రత్యేకమైన అమెరికన్ ఆయుధాలు రావని తేలిపోతే.. ఇక నాటో కూటమికి అర్థమే ఉండదు. దీంతో, నాటో కథ ముగిసినట్లే అవుతుంది!. 1949 నుండి నాటో ప్రణాళిక ఎలా ఉందంటే అమెరికా కొన్ని పెద్ద సైనిక సామర్థ్యాలను అభివృద్ధి చేస్తుంది, ఐరోపా దేశాలు వాటిని చేయవు. ఐరోపా దేశాలు ఎప్పుడూ అమెరికాపై ఆధారపడేలా చేయడం కోసమే యూఎస్ఏ అలా చేసింది. ఒకవేళ యుద్ధం వస్తే, వారి సైన్యాలన్నింటినీ అమెరికానే కమాండ్ చేయాలనేది దాని ఆలోచన. కానీ ఆ వ్యవస్థ ఇప్పుడు ముగిసిపోయింది. ఐరోపాలో అమెరికా తన సైనిక ప్రభావాన్ని కోల్పోయింది.

### ఐరోపాకు కింకర్తవ్యమ్..?

ఇప్పుడు ఐరోపా దేశాలు తమను తాము రక్షించుకోవడానికి సిద్ధమవుతున్నందున, అమెరికాతో ఉన్న 'ఇంటర్‌ఆపరబిలిటీ' అంటే.. కలిసి పనిచేసే సామర్థ్యం దెబ్బతింటుంది. అమెరికా ఆయుధ వ్యవస్థలు చాలా దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించడానికి, ఎక్కువ కాలం మన్నికగా ఉండటానికి డిజైన్ అయ్యాయి. కానీ ఐరోపా దేశాలు ఎదుర్కొనే యుద్ధాలు అలాంటివి కావు. ఒక యుద్ధంలో తమ సైన్యాన్ని నడిపించే అమెరికాతో కలిసి పనిచేయడం కోసమే ఐరోపా దేశాలు ఇంతకాలం అమెరికా ఆయుధాలను కొనుగోలు చేశాయి. కానీ అమెరికా సైన్యమే రానప్పుడు, ఇక ఆ ఆయుధాలను వాడటంలో ఎలాంటి అర్థం లేదు. ప్రస్తుత డ్రోన్ల యుగంలో.. అమెరికా తరహా ఆయుధ వ్యవస్థలను నిర్మించుకోవడానికి ఐరోపాకు 10 నుండి 15 ఏళ్ల సమయం లేదు. అంత వేగంగా వాటిని నిర్మించలేరు. కాబట్టి, వారు ఉక్రెయిన్ తరహా ఆయుధాలను తయారు చేసుకుంటారు. వీటికి బ్యాకప్‌గా బహుళ-దేశాల అణ్వాయుధ రక్షణను ఏర్పాటు చేసుకుంటారు. ఇది ఎలా సాగుతుందో కాలమే చెప్పాలి. సరిగ్గా ఒక సంవత్సరంలోనే ఐరోపా, అమెరికా సైన్యాలు కలిసి పనిచేసే సామర్థ్యాన్ని కోల్పోతాయి. ఒకవేళ ఏదైనా కారణం వల్ల వారు కలిసి పనిచేయాల్సి వచ్చినా, వేర్వేరు కమాండ్ స్ట్రక్చర్స్, వేర్వేరు వ్యూహాలతో పనిచేయాల్సి ఉంటుంది. వాషింగ్టన్ తీసుకున్న ఈ రాజకీయ నిర్ణయం వల్ల నాటో కూటమికి చరమగీతం పాడినట్లవ్వడమే కాకుండా.. ఐరోపా దేశాలు తీసుకునే ఆయుధ కొనుగోలు నిర్ణయాలు కూడా ఈ కూటమిని శాశ్వతంగా ముగించేలా చేస్తాయి. నాటో (బీుూ) ప్రయాణం చాలా అద్భుతంగా సాగింది. కానీ ఇప్పుడు అమెరికా ఒక వ్యూహాత్మక విచ్ఛిన్నం , సరికొత్త ప్రపంచ సమీకరణాల వైపు అడుగులు వేస్తోంది. ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఐరోపా, అమెరికా ఒకే వైపు కాకుండా, రెండు వేర్వేరు ధ్రువాలుగా మిగిలిపోయే ప్రమాదం లేకపోలేదు.

# డేటా సెంటర్లపై బేజారు

చార్లీ చాప్లిన్ అద్భుత దృశ్యకావ్యాల్లో ఒకటైన 'గోల్డ్ రష్' నిరుడు శతవసంతాలు పూర్తిచేసుకుంది. 1890ల్లో కెనడాలోని క్లోన్‌డైక్ ప్రాంతంలో బంగారం గనులున్నాయని వెల్లడై ప్రపంచం నలుమూలలనుంచీ వేలాదిమంది జనం అక్కడికి పరుగులు తీయడం, పోటీపడటం కథాంశం. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ కృత్రిమ మేధ(ఏఐ)కి సంబంధించిన డేటా సెంటర్లలో పెట్టుబడుల్ని ఆకర్షించటానికి అలాగే పరుగులు తీస్తున్నాయి. నిరుడు అక్టోబర్‌లో ప్రపంచ ఆర్థిక ఫోరం విడుదల చేసిన విశ్లేషణ డేటా సెంటర్ల సామర్థ్యం మరో నాలుగేళ్లలోనే మూడు రెట్లు పెరుగుతుందని అంచనా వేసింది. అదే సమయంలో తీవ్ర ఉష్ణోగ్రతలు, కరువుకాటకలు, ఇతర వాతావరణ దుష్ఫలితాల కారణంగా డేటా సెంటర్ల వార్షిక ఖర్చులు 2035కు 8,100 కోట్ల డాలర్లనుంచి 2065 నాటికి 16,800 కోట్ల డాలర్లకు పెరుగుతాయని అంచనా వేసింది. ఇప్పటికే క్లౌడ్ కంప్యూటింగ్ నిర్వహించటానికి... ఓటీటీలు, యూట్యూబ్‌వంటి వాటికోసం లైబ్రరీల నిర్వహణకూ, ఇతరేతర వినియోగానికీ డేటా సెంటర్లున్నాయి. ఏఐ రాకతో ఇవి మరింతగా పెరుగుతున్నాయి. డేటా సెంటర్ల విస్తరణతోపాటే వాటికి సంబంధించిన అవగాహన మొదలైంది. వాటివల్ల కలిగే దుష్పరిణామాల గురించి ఇప్పుడిప్పుడే అందరికీ తెలుస్తోంది. ఆన్‌లైన్ సెర్చ్‌లతో పోలిస్తే ఏఐ ఆధారిత సెర్చ్‌లు పది రెట్లు అధిక విద్యుత్‌ను తీసుకుంటున్నా యని గణాంకాలు తేల్చాయి. ఈమధ్య విడుదలైన ఐక్యరాజ్యసమితికి చెందిన యూనివర్సిటీ అధ్యయన నివేదిక డేటా సెంటర్లను చల్లబరచడానికి బిలియన్లకొద్దీ లీటర్ల స్వచ్ఛమైన తాగునీరు ఆవిరైపోతున్నదని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ డేటా సెంటర్ల వల్ల తాగునీటి హక్కులకూ, వ్యవసాయానికీ తీవ్ర విఘాతం కలుగుతోందని హెచ్చరించింది. వీటిని అనుమతించే ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో పునరుత్పాదక ఇంధన వనరు లున్న ప్రాంతాలనే ఎంచుకునేలా చూడాలని సూచించింది. వినియోగిస్తున్న నీరు ఆవిరయ్యే ప్రస్తుత విధానానికి బదులు నీటి అవసరం లేని ఎయిర్ కూలింగ్, లిక్విడ్ ఇమ్మర్షన్ కూలింగ్‌వైపు మారేలా డేటా సెంటర్లపై ఒత్తిడి తేవాలని ప్రభుత్వాలకు సలహా ఇచ్చింది. డేటా సెంటర్లు తాము వినియోగించే



నీరు, విద్యుత్ ఎంతో... విడుదలయ్యే కర్బన ఉద్గారాల పరిమాణం ఎంతో తెలిపే డేటాను అందరికీ అందుబాటులో ఉంచేలా నిబంధనలు రూపొందించాలని తెలిపింది. డేటా సెంటర్లపై అక్కడక్కడా ఆందోళనలు పెరుగుతున్నాయి. ఐర్లాండ్ రాజధాని డబ్లిన్‌లో ఈ సెంటర్లు పెరగటాన్ని నిరసిస్తూ ఉద్యమాలు జరగటంతో కొత్తవాటిపై కఠిన మైన ఆంక్షలు విధించారు. నెదర్లాండ్స్‌లో కూడా రైతులు, పర్యావరణవేత్తలు ఆందోళ నలు చేశారు. దాంతో హైపర్‌స్కేల్ డేటాసెంటర్ల నిర్మాణాలను ప్రభుత్వం తాత్కాలికంగా నిషేధించింది. సింగపూర్‌లో పర్యావరణహిత సెంటర్లకు పరిమితమైన అనుమతు లిస్తున్నారు. చిలీలో డేటా సెంటర్ ఏర్పాటుపై జనం తిరగబడటంతో గూగుల్ సంస్థ గాలితో చల్లబరిచే సాంకేతికత దిశగా ప్రాజెక్టును డిజైన్ చేసుకుంది. ఏడాదిలో 365 రోజులూ వేలాది సర్వర్ రాక్‌లూ, డిజిటల్ డేటాను భద్రపరిచే హార్డ్ డ్రైవ్‌లూ, నెట్‌వర్కింగ్ పరికరాలూ, లక్షలసంఖ్యలో యూపీఎస్‌లు పనిచేస్తుండటంవల్ల వాటిని చల్లబరచటానికి నిరంతరాయంగా నీరు అవసరమవుతుంది. భారీగా విద్యుత్ కావలసివస్తుంది. ఇక ఆ సెంటర్లలోవాడే భారీ కూలింగ్ ఫ్యాన్లు , ఇండస్ట్రియల్ ఏసీల వల్ల ఒకరకమైన ధ్వని తప్పదు. పగలు ఇతర చప్పుళ్లతో ఇది కలిసిపోయినా, రాత్రివేళల్లో మూడు నాలుగు కిలోమీటర్ల మేర ఈ ధ్వని వినబడుతుంది. జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో, అమెరికాలోని వర్జీనియాలో కేవలం ఈ కారణం వల్లే స్థానికులు కోర్టులకెక్కారు. ప్రజల ఒత్తిళ్లతో ఈమధ్య కాలిఫోర్నియాలోని ఒక మున్సిపాలిటీ కొత్త డేటా సెంటర్లపై నిషేధం విధించింది. వీటన్నిటి నేపథ్యంలో నీటి అవసరం పెద్దగా లేని సాంకేతికతలు వస్తున్నాయి. ఏఐ ఆధారిత సాంకేతికత ద్వారా ఒక్క చుక్క నీరు కూడా అదనంగా వినియోగించకుండా కట్టడి చేస్తున్నారు. ప్రభుత్వాలు పారదర్శకంగా వ్యవహరిస్తే, ఆ సెంటర్లు వినియోగించే పర్యావరణహిత సాంకేతికతల సమాచారాన్నీ, వాటి ఉద్గారాల పరిమాణాన్నీ ప్రజలకూ, పర్యావరణవేత్తలకూ అందుబాటులో ఉంచితే ప్రజల్లో ఉండే ఆందోళన తగ్గుతుంది.

# 'పుట్టుకతో పౌరసత్వం' సబబే

**ఈ దేశంలో జన్మించిన ప్రతి ఒక్కరూ ఇక్కడి పౌరులే**
**అమెరికా సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు**
**ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వు కొట్టివేత**
**అది రాజ్యాంగ విరుద్ధమని న్యాయస్థానం స్పష్టీకరణ**
**అమెరికాలో నివసిస్తున్న విదేశీయులకు భారీ ఊరట**

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలసల విధానానికి దేశ అత్యున్నత న్యాయస్థానంలో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. అమెరికాలో నివసిస్తున్న విదేశీయులకు భారీ ఊరట లభించింది. అమెరికా గడ్డపై జన్మించినవారికి పౌరసత్వం ఇవ్వడం సమంజసమేనని అమెరికా సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. 'జన్మతః పౌరసత్వం'వెసులుబాటుకు కళ్లెం వేస్తూ డొనాల్డ్ ట్రంప్ 2025 జనవరిలో జారీ చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వును న్యాయస్థానం మంగళవారం కొట్టివేసింది. అమెరికాలో చట్టవిరుద్ధంగా లేదా తాత్కాలికంగా నివసిస్తున్న వారికి పుట్టిన పిల్లలు అమెరికా పౌరులు కారని తేల్చిచెబుతూ ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపట్టింది. జన్మతః పౌరసత్వం విస్తృత భావనను సమర్థించింది. తల్లిదండ్రులు అమెరికాలో చట్టవిరుద్ధంగా లేదా తాత్కాలికంగా ఉన్నప్పటికీ.. వారికి పుట్టిన పిల్లలకు 14వ రాజ్యాంగ సవరణ అమెరికా పౌరసత్వాన్ని కల్పిస్తోందని సుప్రీంకోర్టు పేర్కొంది. ట్రంప్ ఆర్డర్‌ను నిలిపివేస్తూ దిగువ కోర్టు ఇచ్చిన ఉత్తర్వును సుప్రీంకోర్టు 6--3 తీర్పుతో సమర్థించింది. ఈ దేశంలో జన్మించిన ప్రతి ఒక్కరూ ఇక్కడి పౌరులేనని(చాలా పరిమితమైన మినహాయింపులతో) సుప్రీంకోర్టు న్యాయమూర్తులు చరిత్రాత్మక తీర్పునిచ్చారు. అంతర్యుద్ధం తర్వాత ఆమోదించిన 14వ సవరణపై సుదీర్ఘకాలంగా ఉన్న అవగాహనపై, ఇటీవలి ఫెడరల్ చట్టాలపైనా ఆధారపడి ఈ తీర్పును వెలువరించారు. "అప్పుడైనా, ఇప్పుడైనా పౌరసత్వం అంటే హక్కులను కలిగి ఉండే హక్కు. అంటే రాజకీయ సమాజంలో స్వేచ్ఛగా పాలుపంచుకునే హక్కు. 14వ రాజ్యాంగ సవరణను రూపొందించినవారు.. ఈ దేశంలో స్వేచ్ఛగా జన్మించిన ప్రతి వ్యక్తికీ పౌరసత్వం హామీని వర్తింపజేశారు. ఆ వాగ్దానాన్ని ఈ రోజు మనం నిలబెట్టుకుంటున్నాం"అని న్యాయమూర్తి జస్టిస్ జాన్ రాబర్ట్స్ తమ తీర్పులో వెల్లడించారు. ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను ఆరుగురు జడ్జీలు వ్యతిరేకించగా, ముగ్గురు సమర్థించారు.

### 'బర్త్ టూరిజం'ఆందోళనకరం: డి.జాన్ సౌర్

అమెరికాలో జన్మించిన విదేశీయుల పిల్లలకు పౌరసత్వం విషయంలో ట్రంప్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై సుదీర్ఘంగా వాదనలు జరిగాయి.



ట్రంప్ నిర్ణయాన్ని యూఎస్ సొలిసిటర్ జనరల్ డి.జాన్ సౌర్ సమర్థించారు. జన్మతః పౌరసత్వ నిబంధనను ప్రధానంగా పూర్వకాలంలో బానిసలుగా ఉన్నవారికి, వారి పిల్లలకు పౌరసత్వం మంజూరు చేయడానికి తీసుకొచ్చినట్లు చెప్పారు. అమెరికాలో 'బర్త్ టూరిజం'విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. పుట్టే పిల్లలకు అమెరికా పౌరసత్వం కోసమే విదేశీయులు ప్రత్యేకంగా ఇక్కడికి వస్తున్నారని విమర్శించారు. అయితే, ఇందులో నిజం ఎంతో చెప్పాలని న్యాయమూర్తులు ప్రశ్నించగా, కచ్చితమైన గణాంకాలు లేవని అంగీకరించారు. అమెరికా రాజ్యాంగం, న్యాయపరమైన నిర్ణయాలు, వ్యాఖ్యానాలు జన్మతః పౌరసత్వాన్ని బలంగా సమర్థిస్తున్నాయని పిటిషనర్లు వాదించారు. ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వు అమల్లోకి వస్తే తమ పౌరసత్వ హక్కులకు ముప్పు వాటిల్లుతుందని చెప్పారు. ట్రంప్ ఉత్తర్వులు ప్రతికూల పరిణామాలకు దారితీసే అవకాశం ఉందని న్యాయ నిపుణులు హెచ్చరించారు. అమెరికాలో ఏటా జన్మించే దాదాపు 2,50,000 మంది శిశువులపై దీని ప్రభావం పడే అవకాశం ఉందని, అలాగే లక్షలాది కుటుంబాలు తమ శిశువుల పౌరసత్వ హోదాను నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని నిపుణులు వెల్లడించారు.

### ట్రంప్‌కు ఈ ఏడాది రెండో పరాభవం

సుప్రీంకోర్టులో ఈ కేసు మౌఖిక వాదనల సందర్భంగా ఒకసారి డొనాల్డ్ ట్రంప్ స్వయంగా హాజరయ్యారు. సుప్రీంకోర్టు ఎదుట హాజరైన తొలి సిట్టింగ్ అమెరికా అధ్యక్షుడిగా రికార్డుకెక్కారు. కానీ, కేసులో విచారణ ముగియక ముందే అక్కడినుంచి వెళ్లిపోయారు. అమెరికా అత్యున్నత న్యాయస్థానం ఈ ఏడాది ట్రంప్ కీలక విధానపరమైన నిర్ణయాన్ని రద్దు చేయడం ఇది రెండోసారి. ప్రపంచవ్యాప్తంగా విధించిన విస్తృతమైన సుంకాలను కోర్టు ఈ ఏడాది ఫిబ్రవరిలో కొట్టివేసింది. తాజాగా ట్రంప్ పరిపాలనా యంత్రాంగానికి మరో ఎదురుదెబ్బ తగిలినట్లయ్యింది. జన్మతః పౌరసత్వం అనేది వలస వ్యవస్థ దుర్వినియోగాన్ని ప్రోత్సహిస్తుందని ట్రంప్ ఆరోపిస్తున్నారు. ఆయన విధించిన ఆంక్షలను పలు దిగువ న్యాయస్థానాలు నిలిపివేశాయి. దాంతో అవి అమెరికాలో ఎక్కడా అమల్లోకి రాలేదు. జన్మతః పౌరసత్వం విషయంలో కోర్టు తనకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చే అవకాశం ఉందని ట్రంప్ ముందే గ్రహించారు. 'బుద్ధిలేని న్యాయమూర్తులు'అని ఆక్షేపిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. పుట్టబోయే శిశువులకు అమెరికా పౌరసత్వం దక్కడం కోసం ప్రసవించడానికి అమెరికాకు ఇతరదేశాల ధనిక గర్భిణి స్త్రీలపైనా విమర్శలు ఎక్కుపెట్టారు.

### విభేదించిన ముగ్గురు జడ్జీలు

### ట్రంప్ ఉత్తర్వును కొట్టివేస్తూ సుప్రీంకోర్టు

ఇచ్చిన తీర్పుతో ధర్మాసనంలోని ముగ్గురు న్యాయమూర్తులు విభేదించారు. జస్టిస్ క్లారెన్స్ థామస్, జస్టిస్ నీల్ గోర్సచ్, జస్టిస్ శామ్యూల్ అలిటో ఈ తీర్పును ఆక్షేపించారు. 14వ రాజ్యాంగ సవరణను రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. కోర్టు తీవ్రమైన పొరపాటు చేసిందని అన్నారు. కేవలం బిడ్డకు జన్మనిచ్చు, వెంటనే స్వదేశాలకు తిరిగి వెళ్లే 'బర్త్ టూరిస్టుల'ను ప్రోత్సహిస్తారా? అని నిలదీశారు. కోర్టు అసాధారణ నిర్ణయం తీసుకుందని, ఇది విచారకరమని పేర్కొన్నారు. ఈ మేరకు వారు 91 పేజీల అసమ్మతి లేఖ రాశారు.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed at RADHIKA OFFCE PRINTERS.Near D.No. 14-784, RAJ TOWERS, KAMALANAGAR, ANANTAPUR.A.P.
APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343. CELL:9494741301.